## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకలు




తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 29 జనవరి 2025 | పేజీలు-20


# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి







**శంకర్ పల్లిబీ జనవరి 28( ప్రజా జ్యోతి)**

ప్రపంచంలోనే అత్యంత ఈకో ఫ్రెండ్లీ, అత్యధిక జాతుల మొక్కలు, వైవిధ్యమున్న శిలలు, శిల్పాలు కలిగిన “ఎక్స్ పీరియం” వద్ద మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి, పర్యాటక శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు, ఎక్స్ పీరియం చైర్మన్ శ్రీ రామడుగు రామ్ దేవ్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి , చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు “కాలే యాదయ్య ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, పొద్దుటూరు గ్రామ శివారులో ఎకో టూరిజం ప్రారంభించడానికి తన పాతిక సంవత్సరాల ఆదాయాన్ని, అనుభవాన్ని ఈ 150 ఎకరాల్లో ఈ పార్కును ఏర్పాటు చేసి నాతో పాటు చిరంజీవి, మంత్రులు, నాయకులతో కలిసి ప్రారంభింపజేసినందుకు సీఎం అభినందనలు తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు, మంత్రులతో చర్చింది తెలంగాణ ఐటీ, ఫార్మా రంగాలలో రాణించాం. మౌలిక సదుపాయాల రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయన్నారు. తెలంగాణకు కావల్సింది టెంపుల్ , హెల్త్ టూరిజం, - మిగతా2లో



## మహాకుంభ మేళా -2025 మరియు రైల్వేలు - ప్రయత్నాలతో యాత్రికుల నిర్వహణ

2025 మహాకుంభమేళానికి లక్షలాది మంది యాత్రికులు పవిత్ర నగరమైన ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తుండటంతో, భారతీయ రైల్వేలు కేవలం రవాణా ప్రదాతగా మాత్రమే కాకుండా, ప్రపంచ స్థాయి ఆతిథ్య సేవగా తన పాత్రను పునర్నిర్వచించుకుంటోంది. భారతీయ రైల్వేలు వ్యూహాత్మక నవీకరణలు, వినూత్న పరిష్కారాలు మరియు సమగ్రతకు నిబద్ధత ద్వారా భారీ ఎత్తున జరిగే మతపరమైన కార్యక్రమంలో లాజిస్టిక్స్ కోసం కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తున్నాయి. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఆధ్యాత్మిక ప్రయోజనాలను నెరవేరస్తున్నాయి భారతీయ రైల్వేలు పవిత్ర సంగమానికి ప్రయాణం ఒక గొప్ప అనుభవంవలె ఆధ్యాత్మికంగా సుసంపన్నం అయ్యేలా చూసుకోవడానికి ఒక బృహత్ కార్యాన్ని చేపట్టాయి. భారత రైల్వేలు మహాకుంభమేళా కోసం - మిగతా2లో



# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి
శంకర్ పల్లి మండలం, పొద్దుటూరు గ్రామ శివారులో ఈకో టూరిజం రావాలన్నారు. ఈ రెండు రాష్ట్ర గుర్తింపు గౌరవాన్ని పెంచుతాయని తెలిపారు.
శుభకార్యక్రమాలు చేయాలంటే ఇతర దేశాలు, ప్రాంతాలకు వెళ్లి చేసుకుంటున్నారు. బెంగుళూరు జిందాల్లో చేరాం అంటుంటారు. మందిరాలు దర్శించాలంటే తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాం. ఫారెస్ట్ ప్రకృతిని చూడాలంటే మధ్యప్రదేశ్ కు వెళ్తున్నాం.
కానీ అన్ని సదుపాయాలున్న తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ , ఎకో, టెంపుల్ టూరిజం మీద దృష్టి పెట్టలేదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మందిరాలున్నాయి. నల్లమల్ల టైగర్ ఫారెస్ట్, కృష్ణానది జలాలు పారిస్తున్న ప్రాంతం, మల్లెల తీర్థం వంటి ప్రాంతాలున్నాయి. వీటికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఎకో టూరిజం వెనుకబడు ఉందని అన్నారు.
ఇటీవలే ఎకో టూరిజంపై క్యాబినెట్ లో ఉంచామని త్వరలోనే టూరిజం పాలసీ తీసుకొస్తామని తెలిపారు.
కానీ ప్రభుత్వం కంటే ముందే ఎకో టూరిజం మీద అద్భుతాన్ని రాందేవ్ సృష్టించారని, ఇది రాష్ట్రానికి గుర్తింపు, గౌరవం, ఆదాయం తీసుకొస్తుందని కొనియాడారు.
ప్రముఖులు ఇళ్లు కట్టుకుంటే గోదావరి జిల్లా నుంచి మొక్కలు తెప్పించుకునే పరిస్థితి నుంచి నేడు ఇక్కడి నుంచి మొక్కలు తెచ్చుకునేటట్లు చేశారన్నారు.
ఇక్కడ జరిగిన అభివృద్ధి 30 శాతమే. రానున్న ఏడాదిలో అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
వికారాబాద్ కా హవా...లాకోం రూపాయికా దవా అని మా ఎమ్మెల్యే "కాలే యాదయ్య" అంటారని సీఎం చమత్కరించారు.
వికారాబాద్ లో సాధారణంగా 2 గంటల ఉష్ణోగ్రత తక్కువ. ఇక్కడకు టీబీ వస్తే ఇక్కడి వాతావరణం, ప్రకృతి సహజ వనరుల వల్లే వారికి






అవుతుందని తెలిపారు.
పెద్ద పరిశ్రమల వాళ్లు ఇక్కడ వికారాబాద్ ప్రాంతాన్ని ఎకో టూరిజంలో పూర్తి స్థాయిలో చేయనుందని చెప్పారు. దీనికంటే ఒక అడుగు ముందు రామ్ దేవ్ వేశారన్నారు. ఇది ప్రాతిపదిక అవుతుందని. దీనికి ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.
వ్యాపార కేంద్రంగానే కాకుండా పర్యాటక క్షేత్రంగా అవతరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఒక ప్రత్యేకత ఉందని. రాష్ట్రం ఆలోచనకు అనుగుణంగా ఉంది. ఎకో టూరిజంలో ఎలాంటి పార్కులు డెవలప్ చేయాలనుకుంటున్నామో.... వరి పండిచడమే కాదు.. ప్రకృతి వనరులు పెంచాలనుకుంటున్నాం. రైతులు పెంచే మొక్కలు కొనుగోలు చేసేలా చేస్తున్నామని చెప్పారు. మొక్కలు పెంచడానికి క్షేత్రాలు వస్తున్నామన్నారు. ఆరు నెలలే పెంచడం వల్ల 20, 30 శాతానికి మించి బతకడం లేదని అందుకోసం
2, 3 సంవత్సరాలు నిండి, పెంచిన మొక్కలు నాటితే బాగా బతుకుతాయని. ఒక్క సీజన్ కాపాడితే సరిపోతుందన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులకు నేను ఆదేశాలు ఇస్తానన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విధివిధానాలుచర్చించి, సవరించి ప్రకృతి పరిరక్షణ కోసం పాటుపడుతా మనీ తెలిపారు.
వనజీవి రామయ్య గారికి పద్మ శ్రీ భారత ప్రభుత్వం ఇచ్చింది. మొక్కలు నాటడంలో రాణించినందుకు ఆయనకు ఈ గుర్తింపు ఇచ్చింది. రామయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.
తల్లి పేరుమీద విద్యార్థులు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలనే విధానాన్ని వస్తున్నామని తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో కొన్ని కొట్లాది మొక్కలను పెంచవచ్చు అన్నారు. త్వరలోనే దీనిపై విధివిధానాలపై చర్చిస్తామని తెలిపారు.
దీనిని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దండి. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం రాందేవ్ కు సూచించారు..
ఈ కార్యక్రమంలో పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగుగంటి మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభ మేళా -2025 మరియు రైల్వేలు - ప్రయత్నాలతో యాత్రికుల నిర్వహణ

-మొదటిపేజీ తరువాయి
2 సంవత్సరాలలో రూ.5000 కోట్లకు పైగా వ్యయంతో, రైల్వే స్టేషన్లను సౌకర్యం, సౌలభ్యం మరియు ఆధ్యాత్మికతకు కేంద్రాలుగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.
ఒకప్పుడు పూర్తిగా క్రియాత్మక ప్రదేశాలుగా ఉన్న స్టేషన్లు ఇప్పుడు యాత్రికులకు స్వాగత ద్వారాలుగా రూపాంతరం చెందాయి. గతంలో రద్దీగా ఉండే, శబ్దకాలుష్యంతో నున్న స్టేషన్ల స్థానంలో యాత్రికుల కోసం ప్రస్తుతం స్లీపింగ్ పాడ్‌లు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు మరియు విశాలమైన విశ్రాంతి గదులు మొదలైన యాత్రికుల సౌకర్యాలతో ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయబడినాయి. యాత్రికులు తమ మార్గాన్ని సులభంగా కనుగొనడానికి నిర్ధారించిన రంగులతో కూడిన వెయిటింగ్ లాంజ్‌లు, దిశాత్మక గుర్తులు మరియు ఫుట్ ఇండికేటర్‌లు వంటి మార్గదర్శకాలు ఏర్పాటుచేయబడినాయి. ఈ నవీకరణలు భక్తులు రైలు దిగిన క్షణం నుండి ప్రారంభమయ్యే తీర్థయాత్ర అనుభవానికి వేదికను ఏర్పాటు చేయడంలో సహాయపడతాయి.
యాత్రికుల కోసం నూతన ఆశ్రయాల ఏర్పాటు మరియు మెరుగైన సేవలు
దాదాపు కోటి మంది యాత్రికుల రోజువారీ రాకపోకలను దృష్టిలో ఉంచుకుని, ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలకు ఆశ్రయం మరియు సేవలను అందించడం ఒక బృహత్కార్యం. భారతీయ రైల్వేలు యాత్రి ఆశ్రయాలు అని పిలువబడే 17 నూతన శాశ్వత షెల్టర్లను నిర్మించడం ద్వారా , గతంలో కేవలం 21,000 మాత్రమే ఉన్న స్టేషన్ హోల్డింగ్ సామర్థ్యాన్ని 1,10,000 కు పెంచడం ద్వారా ఈ సవాలుకు పరిష్కారాన్ని కనుగొన్నాయి.



వీటితోపాటు నూతన ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణంతో మొత్తం ప్లాట్‌ఫారమ్‌ల సంఖ్య 48కి చేరుకోవడం వలన యాత్రికులకు తేలికగా చేరుకోవడానికి అనుకూలంగా ఉండడంతోపాటు,టాయిలెట్లు, తాగునీటి వసతులు, శిశువులకు ఆహారం ఇచ్చే ప్రాంతాలు మరియు వైద్య తనిఖీ కేంద్రాలు వంటి పునరాభివృద్ధి చేయబడిన సౌకర్యాలు యాత్రికుల అవసరాలను తీరుస్తాయి. అంతేకాకుండా, అవాంతరాలు లేని విద్యుత్ సరఫరా మరియు ప్రత్యామ్నాయ సౌకర్యాలు ఈ కుంభమేళాలో అత్యంత రద్దీ సమయంలో కూడా సజావుగా పనిచేసేలా చూస్తాయి.
సమగ్రమైన, అందుబాటులో ఉండే అనుభవం
భారతీయ రైల్వేలు మహాకుంభ మేళా– 2025 అనుభవాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా చేయడంలో కూడా గణనీయమైన ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రగతిని సాధించాయి . యాత్రి సువిధ కేంద్రాలు, వీల్‌చైర్ సేవలతో కూడిన సహాయ బూత్‌లు మరియు లగేజ్ ట్రాలీలను ప్రవేశపెట్టడం వలన యాత్రికుల విభిన్న అవసరాలను తీర్చవచ్చు. ప్రయాగ్‌రాజ్ జంక్షన్ మరియు ప్రయాగ్‌రాజ్ ఛోకి వంటి కీలక స్టేషన్లలో సందర్శకులకు సహాయం కోసం సజావుగా మరియు సౌకర్యవంతమైన రవాణాను నిర్ధారించడానికి ప్రత్యేక కేంద్రాలు అమర్చబడ్డాయి. ప్రభుత్వం చేపట్టిన 'సుగమ్య భారత్ అభియాన్'కు అనుగుణంగా, భారత రైల్వేలు లిఫ్ట్‌లు మరియు ఎస్కలేటర్‌లతో సహ దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాల సంఖ్యను గణనీయంగా పెంచాయి. ఈ చర్యలు సమ్మిళితత్వానికి బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తూ, వృద్ధుల నుండి వికలాంగుల వరకు ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పూర్తిగా పాల్గొనగలరని నిర్ధారిస్తుంది.

**మహా కుంభ మేళా భవిష్యత్తుకు ప్రామాణికం**

భారతీయ రైల్వేలు సంప్రదాయాన్ని ఆధునికతతో కలపడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆధ్యాత్మికంగా ఉద్ధరించే మరియు సౌకర్యవంతమైన ఆధునిక వాతావరణాన్ని సృష్టించాయి. రైల్వేలు ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాదుబీ మహాకుంభ మేళా తీర్థయాత్రను లక్షలాది మందికి సజావుగా, స్వాగతించే మరియు అందుబాటులో ఉండే అనుభవంగా మార్చడంలో అవి సమగ్ర పాత్రను పోషిస్తున్నాయి. ఈ ప్రయత్నాల ద్వారా, భారతీయ రైల్వేలు పెద్ద ఎత్తున మతపరమైన కార్యక్రమాలలో ఆతిథ్యం కోసం నూతన ప్రమాణాన్ని నెలకొల్పుతూ , లాజిస్టికల్ నైపుణ్యాన్ని కరుణ మరియు శ్రద్ధతో మిళితం చేస్తోంది.

## నిజాయితీని చాటుకున్న బస్ కండక్టర్ ఎండి అశ్వక్ (E -802046 )



**జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

సోమవారం నాడు సంగారెడ్డి సర్వీస్ బస్ నెంబర్ 3555 తో నిర్వహించుచున్న కండక్టర్ ఎం డి అశ్వక్ ఈ -802046 బస్సులో ఒక ప్రయాణికురాలు తన ఆపిల్ లాప్టాప్ మరచి పోయింది. సదాశివపేట లో గ్రౌండ్ బుకింగ్ చేయు చున్న సిరాజు E-238657 ఇచ్చిన సమాచారంతో వెంటనే ఎండి అశ్వకు స్పందించి లాప్టాప్ వెతికి సదురు ప్రయాణికురాలికి ఎండి ఆశ్వక్ శివ కుమార్ ఎంసీ మరియు సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో అట్టి ప్రయాణికురాలికి ఆపిల్ లాప్టాప్ అందిచడం జరిగినది. ఆర్టీసీ సిబ్బంది కండక్టర్ అశ్వక సగరవంగా తన నిజాయితీని చూపించారు. తన పోయిన లాప్టాప్ ను దొరికిన సందర్భంగా ఆర్టీసీ సిబ్బందికి ఎంతో సంతోషంగా కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికురాలు.

## అర్హులందరికి సంక్షేమ ఫలాలు

**- కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్**

**జగదేవపూర్: జనవరి28 (ప్రజాజ్యోతి)**



అర్హులందరికి సంక్షేమ అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని తిగుల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్త పేర్కొన్నారు. మంగళవారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడు తూ ఒకేసారి నాలుగు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల పరిపాలనలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. ప్రస్తుతం అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఇంకా రానివారు ఆందోళన చెందవద్దని చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని వివరించారు. భూమిలేని ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నార. అలాగే గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12000 వేలు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అంటే ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు.

## బండి సంజయ్ కవులకు, కళాకారులకు గద్దర్ కుటుంబానికీ క్షమాపణ చెప్పాలి

**- ప్రజాకవి యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికావు**
**- మీరు ఇచ్చే అవార్డులు రాజకీయ లబ్ధి, ఓటు బ్యాంకు కోసమే**
**- అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప**
**- ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్**





**పరిగి, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డు ఇచ్చే విషయంలో ప్రజా గాయకుడు యుద్ధ నౌక గుమ్మడి గద్దర్ పై అవమానకర, అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే కవులకు కళాకారులకు, గద్దర్ కుటుంబానికీ క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ ( జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత) డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ మీడియా ముందు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గద్దర్ కు ఇచ్చేది లేదు..ఆయన ఒక నక్సలైట్ అని ఎంతో మందిని హత్య చేశాడని దుర్మార్గమైన వ్యాఖ్యలు చేసి గద్దర్ ను అవమానించడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మీరు గద్దర్ ను కౌగిలిచుకున్నప్పుడు నక్సలిజం గుర్తుకు రాలేదా ప్రశ్నిస్తూ అవార్డు గద్దర్ ఇవ్వకున్న పర్వాలేదు కానీ భారత ప్రభుత్వం పద్మా అవార్డు లను వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం గౌరవంగా ఇచ్చే అవార్డును మా ఇష్టం ఉన్నోళ్ళకి ఇస్తాం అనడం కేంద్రా మంత్రి బండి సంజయ్ కు తగదని అన్నారు. ఈ దేశంలో గద్దర్ కమ్యూనిజం ఐడియాలజీని - అంబేద్కర్ ఐడియాలజీ కలిపిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని బహుజన చేతన్యం కోసం అలాగే దళిత బహుజన ప్రజలు అనుభవిస్తున్న కుల వివక్షత వెట్టి చాకిరి బానీస బ్రతుకుల నుంచి తన మాట, పాట, ఆటతో ప్రజలను చైతన్యం చేసి బానిస వేట్టి చాకిరి బ్రతుకుల నుంచి మార్పు తేవాలని తన శరీరంలో బుల్లెట్లు ఉన్నప్పటికీ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమంలో ఊరురా తిరిగి కవులను కళాకారులను సబ్బండ వర్గాలను అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటి పైకి తీసుకువచ్చి తెలంగాణ కోసం విరోచితమైన పోరాటం చేసిన మహా నాయకుడు గద్దర్ అని గుర్తు చేస్తూ హాస్పటల్లో తుది శ్వాస విడిచే వరకు తన ఆట, పాట మాటతో ఉద్యమించిన ఉద్యమ సూర్యుడు గద్దర్ అని, భారతదేశంలోనే కాక దాదాపు అన్ని దేశాలలో ఒక కళాకారుడిగా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న చరిత్ర ఒక గద్దర్ కే దక్కిందని తెలిపారు. మనదేశంలో అనేక భాషలలో తన మాట ,ఆట, పాట రూపంలో ఎంతోమంది కళాకారులకు పురుడు పోసిన గద్దర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి కొన్ని కోట్ల మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చోటు దక్కించుకున్న మహనీయుడు గద్దర్ ప్రజలు ఇచ్చిన అవార్డే గొప్ప అవార్డు మీ ప్రభుత్వ పాలకులు రాజకీయ ఓటు బ్యాంకు కోసం మీకు మంచిగా ఉండే వారికి, మీ మాట విని బానిసగా ఉన్న వారికే డబ్బులకు అమ్ముకునే మీరిచ్చే అవార్డు యుద్ధ నౌక గద్దర్ కు అవసరం లేదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని, గద్దర్ మరణించినప్పుడు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గద్దర్ గురించి వారు చేసినటువంటి రచనలు, సాహిత్యం గురించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన విషయం బండి సంజయ్ మర్చిపోయినట్టున్నారు అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ముత్తప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ (జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత) కేంద్రమంత్రి బండి సంజయ్ కి గుర్తు చేస్తున్నాం తెలిపారు. గద్దర్ కుటుంబానికి అలాగే కవులకు క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా శాఖ పక్షాన తెలియజేస్తున్నాం అని లేని పక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా మండల, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా, కవులు కళాకారులు ప్రజా సంఘాలందరితో కలిసి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకలు

**- కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**చిన్నకోడూర్ ,జనవరి 28 (ప్రజా జ్యోతి):**



రైతుల ఖాతాలలోని ఇందిరమ్మ రైతు భరోసా ఆనందంలోని అన్నదాతలు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల ఖాతాల్లో ఇందిరమ్మ రైతు భరోసా డబ్బులు జమచేసినందుకు కృతజ్ఞతగా. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, రైతుల తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,వ్యసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ,జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ,ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర్ రాజనార్సింహా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చిత్రపటలకు పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సబ్బండా వర్గాలకు మేలు జరుగుతుందన్నారు అంతే కాకుండా ప్రజా పాలన లో భాగంగా అమలవుతున్నటువంటి ఆరు గ్యారంటీ లు గత .బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా అనర్హులకు బడా బాబులకు కాకుండా నిజమైన అర్హులందరికి అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలనీ పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి. రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, వికలాంగుల విభాగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్,ఫిషర్మెన్ జిల్లా సెక్రటరీ గుండు వెంకట్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు, పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, బర్ల స్వామి ,గుడిమల్ల మల్లేశం నాయకులు భాస్కర్, మల్కా మహేందర్,కోలన్ గణేష్,కుమార్,మంద శ్రీకాంత్, మందల తిరుపతి రెడ్డి, రాజు, మహిళా నాయకురాలు సింగిరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనం లేక వెలవెల బోతున్న క్యాంపు కార్యాలయం...దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే

- ఉనికి కాపాడు కోవడం కోసమే పర్యటనలు
- కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి

బాలానగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి) :

ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో జనాలు లేక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెలవెల బోతోందని, దిక్కుతోచని స్థితిలో ఏం చెయ్యాలో అర్థం కాక తన ఉనికిని కాపాడుకోవటం కోసమే "నేను ఉన్నాను, ఎక్కడా పోలేదు" అని చెప్పకనే చెబుతూ స్మశానాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటనలు చేస్తున్నాడని ఆయనపై కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో లేదు గత ఐదు ఏళ్లలో స్మశానవాటికలో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే ఎందుకు పూనుకోలేదని, ఇప్పుడు కొత్తగా ఓల్డ్ బోయిన్పల్లి, బాలానగర్ డివిజన్ లలో స్మశానాలలో తిరుగుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యని అభివృధి, ఇప్పుడు తిరుగుతూ అక్కడ అభివృద్ధి ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేస్తలేదని దుమ్మెత్తి పోయడం ఒక్కటే పనిగా ఎమ్మెల్యే పెట్టుకున్నాడని అన్నారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లోని అద్దె భవనంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ఖాళీగా ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించ లేక పోవడం ఎమ్మెల్యే పనితీరుకు



నిదర్శనంగా ఉందన్నారు. చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే భూతద్దంలో చూపిస్తూ అధికారుల పై నోరు పారేసుకుంటున్నాడని పేర్కొన్నారు. తన మాట అధికారులు ఎవరూ వినడం లేదని స్మశానాల పేరుతో అధికారులను ఎమ్మెల్యే వెంట తిప్పుకునే ప్రయత్నమే చేస్తున్నాడు తప్ప తన పర్యటనతో ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. స్మశానాలలో తిరుగుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు.

# దోమల సమస్యలపై స్పందనేది అధికారుల నిర్లక్ష్యం

- ప్రజలకు ప్రాణ సంకటం...మాధవరం కృష్ణారావు ఆగ్రహం
- శ్మశానవాటికల పరిశీలనలో ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :

ప్రజలకు ప్రాణ సంఘటనగా మారిన దోమల సమస్యలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవట్లేదు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ధ్వజమెత్తారు. మంగళవారం నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ స్మశానవాటికలను స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా బాలానగర్ డివిజన్ చరబంద రాజు కాలనీలోని స్మశానవాటికలను పరిశీలించి అక్కడ మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ముఖ్యంగా నీటి సదుపాయం లేదని అలాగే పిచ్చి మొక్కలు, అస్తవ్యస్తంగా పెరిగి చాలా ఇబ్బందిగా ఉంటుందని, ప్రధానంగా దోమల సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు తెలపగా.. వెంటనే అక్కడ ఉన్న ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచనలు జారీ చేశారు. కాంపౌండ్ వాల్ నిర్మించి పరిసరాలను శుభ్రం చేయాలని అలాగే నీటి సదుపాయం కల్పించాలని మూత్రశాలలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వినాయక నగర్ లోని స్మశాన వాటికను పరిశీలించి అక్కడ కూడా మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకు



సరైన నిర్వహణ ఏర్పాట్లు చేయడం లేదని వెంటనే నీటి సదుపాయాలు మౌలిక వసతులు కల్పించి సానిటేషన్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రధానంగా బాలానగర్ లోని నాలా పరిసర ప్రాంతాలు కాలనీలు బస్తీలలో దోమల బెడద ఎక్కువైందని అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికుల పిర్యాదుతో స్పందించిన ఎమ్మెలే శానిటేషన్ విభాగం అధికారులను, ఎంటమాలజీ విభాగం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్ క్రమం తప్పకుండా చేయాలని ఆదేశించారు. దోమలతో ప్రజలు అనారోగ్యం బారినపడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు.

# ఉపాధి హామీ పనులను మార్చిలోపు పూర్తి చెయ్యాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి, జనవరి 28 (ప్రజా జ్యోతి):

జిల్లాలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీడీలు, ఏపీఓలతో డి ఆర్ డి ఓ ఉమాదేవితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో




భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ వారానికి ఆ వారం 100% పేమెంట్లు పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా మంజూరు అయినా 317 మరుగుదొడ్లు పూర్తి చేయాలీ సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా విద్యార్థుల వంటకాల ప్రదర్శన




కూకట్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి భాగ్య నగరం కాలనీలోని నారాయణ ఇకెపీ బ్రాంచ్ పాఠశాల విద్యార్థులు మాస్టర్ చెఫ్ పోటీలలో పాల్గొన్నారు. వారు తయారు చేసిన రకరకాల వంటకాలను అతిథులకు, ఉపాధ్యాయులకు వారి స్నేహితులకు రుచి చూపిస్తూ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ పాఠశాలల ఏజియం వేణు గోపాల్ రావు మాట్లాడుతూ మా పాఠశాల లో విద్యార్థులకు వివిధ సులభమైన ఆరోగ్యకర మైన వంటకాలను తయారు చేయడంలో అనుభవం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల పై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ సుజాత ఆర్. ఐ. కృష్ణ నాథ్ గారు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి కుమారి, అకడమిక్ డీన్. రంజిత్, ఏ. ఓ.మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విద్యార్థినికి కేంబ్రిడ్జ్ ఔట్‌స్టాండింగ్ లెర్నర్స్ అవార్డు



శేరిలింగంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):

హైదరాబాద్ మంథన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని హన్సిని ఏఎస్ లెవెల్‌లో ఆర్థిక శాస్త్రంలో ప్రపంచ శ్రేణి ఉత్తీర్ణురాలిగా గుర్తింపు పొందుతూ ప్రతిష్ఠాత్మక 'కేంబ్రిడ్జ్ ఔట్‌స్టాండింగ్ లెర్నర్స్' అవార్డును అందుకుంది. కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ అందించే ఈ పురస్కారం ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అందించనున్నారు.ఈ సందర్భంగా హన్సిని మాట్లాడుతూ తన విజయానికి పాఠశాల అందించిన సహకారం,ఈ వాతావరణమే కారణమన్నారు. రుచికా మేడం మార్గనిర్దేశం, ప్రోత్సాహం ఎనలేనిదన్నారు.ఆర్థికశాస్త్రంపై ఆమెకు ఉన్న ఆసక్తి నన్ను మరింత ముందుకు సాగేందుకు ప్రేరేపించిందని చెప్పారు.ఈ సందర్భంగా మంథన్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్, హన్సినికి ఆర్థిక శాస్త్రం బోధించిన ఉపాధ్యాయురాలు రుచికా ఉపాధ్యాయ్ మాట్లాడుతూ ఈ విజయం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఆమె అంకితభావానికి ఈ విజయం నిదర్శనం అన్నారు. ఆమె సాధించిన ఈ విజయం రాణించాలన్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. మంథన్‌లో ఇది మనందరికి గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఈ విజయం మంథన్ స్కూల్ అందిస్తున్న విద్యా ప్రామాణికతకు అద్దం పడుతుందని చెప్పారు.

## మద్దూర్ లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- కందులు ఒక క్వింటాలు రూ.7550/-**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:

నారాయణపేట జిల్లానమద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు పిఏసిఎస్ సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పిఏసిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ విత్తనాలు అమ్ము కోవాలని సూచించారు. ఒక క్వింటాలు కందులకు రూ, ,లు .7550/- కు కొనుక్కోవడం జరుగుతుందని అన్నారు. కోస్గి మార్కెట్ చైర్మన్ ముద్ది భీములు మాట్లాడుతూ రైతులు దళారును నమ్మవద్దని, ప్రభుత్వం చేత ఏర్పాటు చేయబడ్డ కందుల కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని, రైతులు తమ వెంబడి పట్టాదారు పాస్ పుస్తకం,బ్యాంకు అకౌంటు బుక్కు,ఆధార్ కార్డు జిరాక్స్,ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తమ తీసుకువచ్చి ఆయా శాఖ అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, వెంకటయ్య, యాసీన్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) క్యాలెండర్స్ లను మంగళవారం ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్రాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగంలో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికుల విభాగాలే ముఖ్యమని అన్నారు. రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తూ ఆసుపత్రి పరిశు భ్రతకు కార్మికులు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అన్నారు. కార్మికులు బాధ్యతయుత విధులు నిర్వహించాలని సూచించారు. ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ ఆసుపత్రి బ్రాంచ్ నాయకులు రవి మాట్లాడుతూ కార్మికులకు దాదాపు నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని దీనితో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనక కార్మికుల పెండింగ్ వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కార్మికులు, రవికుమార్, అనురాధ, కృష్ణవేణి లలిత ,భారతమ్మ, సకీనా, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలి

**- పోలీస్ వాహనాలకు కొత్త టైర్లు, బ్యాటరీలు అందజేత**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**




వనపర్తి, జనవరి 28 (ప్రజా జ్యోతి):

పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులలో భాగంగా ఉపయోగించే పోలీస్ వాహనాల టైర్లు, బ్యాటరీలు, క్రమం తప్పకుండా నిర్ణీత సమయంలో మార్చుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి పోలీసు ఎం.టి. విభాగం. రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఏ, శ్రీనివాస్ (పి టి ఓ) పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ విభాగం నుండి వచ్చిన స్పేర్ పార్ట్లు, టైర్లు, బ్యాటరీలు,పోలీసు వాహనాలకు (ఫోర్ వీలర్ టు వీలర్) వాహనాలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీసుశాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు, వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. రిజర్వ్ ఇన్స్పెక్టర్. పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు, నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పార్కింగ్ సమయం లోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు , వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ. రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ఆసుపత్రి లోని అన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం అచ్చంపేట కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ని సందర్శించి పేషంట్లకు అందించే సేవలను మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న విభాగాలు పరిశీలించి వాటి పనితీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ల్యాబోరేటరీలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నారని, ఈ సమయం దాకా సేవలు కొనసాగిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది, ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఎక్స్ రే గదిని సందర్శించి రోజు ఇన్ని ఎక్సరేలు తీస్తున్నారు ఏ సమయంలో దాక తీస్తారు అని వివరాలు అడిగితెలుసుకున్నారు. వాక్సిన్లను భద్రపరిచిన గదిని తనిఖీ చేసి, అవసరమైన ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జ్లను వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. డయాలసిస్ విభాగాన్ని పరిశీలించి, సంబంధిత సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టార్లలో నమోదయి ఉన్న రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. బ్లడ్ బ్యాంక్ని సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేసారు. బ్లడ్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. మేల్, ఫీమెల్ వార్డులను సందర్శించి వైద్యులు అందించే సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసు కున్నారు. పేషంట్లకు అందిస్తున్న ఆహారం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది పేషెంట్లు వస్తారని పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో వచ్చే పేషెంట్లకు వెంటనే మెరుగైన చికిత్స అందించే విధంగా డాక్టర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఎంతమంది హాస్పటల్ విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు .రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. స్కానింగ్ కోసం స్లాట్ లు బుక్ చేసుకునే విధానాన్ని సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఫార్మసీలో మందుల నిల్వ గురించి ఆరా తీశారు. ల్యాబ్ రెటర్ లో ఉన్న సౌకర్యాల గురించి, జనరల్ మెడిసిన్,అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని క్షుణ్ణంగా పరిశీలించి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మలేరియా డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చాయని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై, రోగులకు అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు ఇంకా ఏమైనా అవసరాలుంటే తనకు తెలియజేసిన యెడల వాటన్నిటిని త్వరితగతిన సమకూరుస్తామని తెలిపారు .వైద్య సేవలను మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ ప్రభు, డ్యూటీ డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## 11.40 క్వింటాళ్ళు,రూ.1,14,000/- నల్ల బెల్లం పట్టివేత:సిఐ శివ శంకర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:



వాహనాల తనిఖీల్లో 11.40 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టుకోవడం జరిగిందని సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి సమయంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గుర్మిత్కల్ నుండి మహబూబ్నగర్ వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో నల్ల బెల్లం ఉన్నట్టు గుర్తించి విచారించగా కిరణ్, రాజు అనే వ్యక్తులు గుర్మిత్కాల్లోని హనుమాన్ నాయక్ అనే వ్యక్తి వద్ద బెల్లం కొనుగోలు చేసి మహబూబ్నగర్ తీసుకెళ్తున్నామని తెలిపారు. అట్టి నల్ల బెల్లం 38 బ్యాగ్ లు,11.40 క్వింటాళ్ల ఉండగా వాటి విలువ 1,14,000/- రూపాయలు ఉంటుందని నల్ల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహన డ్రైవర్ కిరణ్ పట్టుకోగా రాజు పారిపోయాడని తెలిపారు. అట్టి వాహనాన్ని సీజ్ చేసి బెల్లం అమ్మిన వ్యక్తి హనుమాన్ నాయక్ మరియు కిరణ్,రాజు ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ శివ శంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి
- రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న నలుగులు ప్రతినిధులు

**అలంపూర్, జనవరి 28(ప్రజా జ్యోతి) :**

ఆయా రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా సిపిఎం కార్యదర్శి ఏ.వెంకటస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలకు జిల్లా నుండి ప్రతినిధులుగా ఆయనతో పాటు జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు,నర్మదా, వి.వి.నరసింహ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మహాసభల అనంతరం జిల్లాలో భవిష్యత్తు పోరాటాలు,పార్టీ బలోపేతం చేయడం తదితర అంశాల పైన సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మంగళవారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. జిల్లాలో పార్టీ కార్యక్రమాలను రూపకల్పన చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకు పోతామన్నారు. జిల్లాలో సీడ్ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టు పూడికతీత, గట్టు ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ల మరమ్మతు పనులను చేపట్టాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించి,నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మూతపడిన విజయవర్ధిని ఆయిల్ మిల్లును పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతులు, కార్మికులు, కూలీలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేపడతామన్నారు. రైతులు పండించే పంటలకు కనీసం మద్దతు ధర కల్పించేందుకు చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర కోసం



దేశవ్యాప్తంగా రైతులు పోరాటాలు నిర్వహిస్తుంటే వారిపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు ఇస్తున్న చాలీచాలని వేతనాలు, పెరుగుతున్న ధరలకు సరిపోక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. జిల్లాలో బలహీన వర్గాల ప్రజలు సొంత ఇల్లు లేక ఆర్థిక ఇబ్బందులతో కాపురాలను నెట్టుకొస్తున్నారని తెలిపారు. నియోజక వర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు సంవత్సరానికి 200 పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 రూపాయల వేతనం చెల్లించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో వర్తింపజేయాలన్నారు.

# భూసేకరణ పనులలో వేగం పెంచాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:**

భూసేకరణ కార్యాలయ అధికారులు,నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భీమా ప్రాజెక్టు,కోయిల్ సాగర్ ప్రాజెక్టు,నారాయణపేట కొడంగల్ ఎత్తి పోతల పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు.భీమా ప్రాజెక్టు కు సంబంధించి జిల్లాలోని మక్తల్,మాగ నూర్, కృష్ణా మండలాల్లో పెండింగ్ లో ఉన్న 45.34 ఎకరాలకు అవార్డు పాస్ అయినందున వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆయా మండలాల తహసిల్దార్ లను ఆదేశించారు. అలాగే 28.56 ఎకరాలకు నష్టపరిహారం డబ్బు ఎస్.డీ.సీ ఖాతాలో జమ అయిందని, దీనిపై కేసు కూడా నడుస్తోందని ఎస్ డి సి గారు జిల్లా కలెక్టర్ కి తెలిపారు. ఇక 74.61 ఎకరాలకు సంబంధించిన నష్టపరిహారం డబ్బు కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఎస్.డీ.సీ ( ఆర్డీవో) తెలిపారు.జిల్లా జడ్జిని సంప్రదించి వివరాలు తీసుకుంటామని ఆర్డీవో రామచందర్, నీటి పారుదల శాఖ ఎస్.ఈ.శ్రీధర్ కలెక్టర్ కు తెలిపారు.ఇదే కాకుండా భీమా ప్రాజెక్టు కింద ఇంకా 16.16 ఎకరాల భూసేకరణ వివిధ దశలలో పెండింగ్ లో ఉందని, అవార్డు పాస్ కాలేదని వారు తెలిపారు.నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలలో 550 ఎకరాల భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇక ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి జూరాల పరిధిలో ముంపు ప్రభావిత అనుగొండ,అంకెన్ పల్లి, దాదన్ పల్లి, అలాగే సంగం బండ జలాశయం పరిధి లో ముంపు ప్రభావిత ఉజ్జెల్లి, గార్లపల్లి, సంగం బండ గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వీటితో పాటు భూత్పూర్, నేరేడు గాం ముంపు ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారానికీ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోనుందని కలెక్టర్ తెలిపారు. అయితే సమావేశ ప్రారంభంలో ఎస్.డీ.సీ అధికారులు భూసేకరణకి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను తనకు ఇవ్వక పోవడంపై, సమావేశంలో ఫైల్స్ ఏమీ లేవని అధికారులు జవాబు ఇవ్వడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు భూ సేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయి ఫైల్స్ తో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమీ లేకుండా, వివరాలు ఇవ్వకుండా సమావేశానికి ఎందుకు వస్తారని నిలదీశారు. మరోసారి ఇది పునరావృతం కాకుండా ముందస్తుగా సమగ్ర వివరాలు, జాబితాలతో సమావేశానికి రావాలని సూచించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీవో రామచందర్ నాయక్, మక్తల్ సర్కిల్ ఎస్. ఈ. శ్రీధర్, మహబూబ్ నగర్ సర్కిల్ ఎస్.ఈ.చక్రధరం, పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, ఎస్ డి సి కార్యాలయ అధికారులు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జనవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధులు):**

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు పరుమాల, గోనుపాడు గ్రామాలలో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక వసతులైన నీటి సరఫరా,విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల శుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఇప్పటికే కొంత మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మిగతా లబ్ధిదారులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయాలన్నారు. సమావేశానికి హాజరు కాని విద్యుత్ శాఖ, హౌసింగ్ శాఖల అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ లక్ష్మణ్,విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ మున్సిపల్ కమిషనర్ గా ఏ.నాగరాజు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:**

నారాయణపేట జిల్లా మద్దూర్ నూతన మున్సిపాలిటీగా ఎన్నికైన తర్వాత నూతన కమిషనర్గా ఏ నాగరాజు పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మద్దూర్ గ్రామపంచాయతీ కి సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకురావచ్చు. మున్సిపల్ కమీషనర్ వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారు. మున్సిపల్ కమీషనర్ ప్రజలకు అనేక విధాలుగా సహాయ పడతారు. పట్టణ పరిపాలనను మెరుగు పరచడం మరియు ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం వారి ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యాదయ్య, టిపిఓ కిరణ్, ఆంజనేయులు ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని,తమ్ముని కొట్టిన కేసులో అన్న రిమాండ్: దామరగిద్ద ఎస్ఐ రాజు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:

నారాయణపేట జిల్లా దామరగిద్ద టౌన్ లో చెన్నారం కిష్టమ్మకు ఇద్దరు కొడుకులలో పెద్ద కొడుకు బసిరెడ్డి,చిన్న కొడుకు నారాయణరెడ్డి,ఇద్దరి భూమిని పెద్దకొడుకు బసి రెడ్డి సొంతంగా వ్యవసాయం చేసుకుంటుండగా తమ్ముని కి తెలవకుండా భూమిని కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకొని వారికి భూమి ఇవ్వకుండా మీ ఇద్దరిని భయపెట్టి భూమి మొత్తం లక్కుందమని 25.01.2025 నాడు అన్న బసిరెడ్డి, తమ్ముని, తల్లిని కొట్టగా రక్త గాయాలు అయ్యాయి,తల్లి కాలు విరిగినందున తమ్ముడు నారాయణరెడ్డి ఫిర్యాదు పై దామరగిద్ద ఎస్సై రాజు కేసు నమోదు చేసి అన్న బసిరెడ్డిని రిమాండ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## ప్రియాంక కాలనీ పోచమ్మ దేవాలయం ప్రారంభ మహోత్సవం

- ఈనెల 30,31.వ తేదీలలో ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు
- సర్వాంగ సుందరంగా ఆలయం ముస్తాబు



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రియాంక కాలనీలో ఈనెల 31న జరుగునున్న పోచమ్మ దేవాలయం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రియాంక కాలనీ కమిటీ విద్యుత్ దీప కాంతులతో నూతన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు. గత కొన్ని నెలలుగా ప్రియాంక కాలనీ కమిటీ ఆధ్వర్యంలో దాతల ద్వారా విరాళాలను సేకరించి వేగవంతంగా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. నిర్మాణం పూర్తవడంతో ఈ నెల 30 నుండి వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈనెల 30 నుండి గణపతి పూజ. పుణ్యాహవచనము వరుణ పూజ.. అఖండ దీపారాధన నవగ్రహ పూజ.. చతు షష్టి వాస్తు.. క్షేత్రపాలక సర్వతోభద్ర మండల దేవత పూజలు అగ్ని ప్రతిష్టాపన లాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారని.. 31వ తేదీ శుక్రవారం నాడు యంత్ర ప్రతిష్టాపన అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరుగునని ఆలయ కమిటీ తెలిపింది.. 31 నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగును అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.....

## అమ్మాయి మరణానికి కారణమైన నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష

- అమ్మాయిని వేధించి,మరణానికి కారణమైన నిందితునికి 07 సం.ల జైలు శిక్ష, 20,200/- రూ. జరిమానా విధింపు:
- ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:

మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అమ్మాయిని కొట్టి, వేధించిన తెలుగు వంశీఏ చింటూ తండ్రి నర్సింలు వయస్సు 24 సం.లు కన్మనూరు గ్రామం, మరికల్ మండలనికి చెందిన వ్యక్తిపై నేరము నిరూపణ అయినందున 07 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 20,200/- జరిమానా విధించిన నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జ్ మరియు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ తీర్పును వెలువరించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.వివరాలు: ఫిర్యాదుదారుడు తిమ్మప్ప తండ్రి ఎలప్ప అనే వ్యక్తి తన రెండవ కూతురు మహబూబ్నగర్ కాలేజీలో చదువుకుంటున్నప్పుడు నిందితుడు మా రెండో అమ్మాయితో చనువుగా ఉండి ఫ్రెండ్షిప్ చేసి ప్రేమ పేరుతో వేధించి, ఎవరితోనైనా మాట్లాడితే చంపేస్తానని బెదిరించి ఇంతకుముందు తీసుకున్న ఫోటోలను మీ ఊర్లో అందరికీ చూపిస్తానని, సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని వేధించి కోచింగ్ సెంటర్ వద్ద, పిల్లలమర్రి దగ్గర బస్టాండ్ లో మూడు చోట్ల కొట్టి వేధించగా సెలవుల్లో 13.09.2017 నాడు ఇంటికి వచ్చి అర్ధరాత్రి అందరు పడుకున్నప్పుడు పంట పొలానికి తెచ్చిన పురుగుల మందు తాగగా వెంటనే మహబూబ్నగర్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా ట్రీట్మెంట్ పొందుతూ మ కూతురు చనిపోవడం జరిగిందని మా కూతురు చనిపోవడానికి కారణమైన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి మారికల్ ఎస్సై జములప్ప గారికి ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ గారు కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేయగా, సిఐ రామ్ లాల్ గారు కోర్టులో చార్జ్ వేయగా, ప్రస్తుత సిఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రాము ల ఆదేశాల మేరకు ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్,సి డి ఓ లు వీరప్ప, హన్మంతు, శ్రీధర్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి మేను కోర్టులో వాదనలు వినిపించగా గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ గారు నిందితునిపై ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగిందని, ఈ కేసులో బాగా పనిచేసిన పోలీసు అధికారులను,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను,కోర్టు లైజనింగ్ అధికారి,కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ గారు అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.నారాయణపేట జిల్లాలో మహిళలను, అమ్మాయిలను,పిల్లలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

## కోటకొండ నుండి అప్పక్ పల్లి, బీటీరోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:

నారాయణపేట జిల్లా కోటకొండ నుండి అప్పకుపల్లి వరకు బిటీ డబుల్ రోడ్డు పనులు అర్ధంతరంగా నిలిపివేసిన రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తి పట్నాయక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, మాట్లాడుతూ నారాయణ పేట్ జిల్లా కేంద్రం నుండి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంకు వయా కోటకొండ - కోయిలకొండ నుండి వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మాణం చేయుటకు 2023 సంవత్సరంలో మంజూరై గత సంవత్సరంలో కోయిలకొండ నుండి వింజమూరు వరకు నిర్మాణం చేయడం జరిగింది. కోటకొండ నుండి అప్పక్ పల్లి వరకు రోడ్డు నిర్మాణం ప్రారంభమై సంవత్సరం గడుస్తున్న రోడ్డు నిర్మాణం పూర్తి కావడం లేదు. రోడ్డు మొత్తం తవ్వి ఉంచడం వల్ల ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది. ముఖ్యంగా ఆటో, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు గతుకుల రోడ్డు వల్ల నడుముల నొప్పులతో ఆసుపత్రుల పాలవుతున్నారు.మోటార్ వెహికిల్స్ రిపేరుకు గురి అవుతున్నాయి. దుమ్ము,ధూళి వల్ల నిమోనియా, హస్తమ తదితర వ్యాధులకు గురవుతున్నారు. రోడ్డు గుంతల మయంతో ఉండడం వల్ల ఆర్టీసీ బస్సుల ట్రిప్పులను కూడా తగ్గించడం జరిగింది. దీంతో కళాశాల విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు యాక్సిడెంట్లకు గురై చేతులు విరగడం జరుగుతుంది. కాంట్రాక్టర్ అర్ధంతరంగా నిలిపివేసిన బీటీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటకొండ గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సునీత, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు హాజీ మల్లంగ్, పట్టణ కార్యదర్శి కెంచె నారాయణ, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నర్సింలు, భీమేష్, సుధాకర్, మిట్టే కాశీనాథ్, రాజు, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాపాయస్థితిలో ఉన్న 15రోజుల పసిబిడ్డకు రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్

-పేట ప్రజలకు మానవత్వంతో స్పందిస్తున్న యువశక్తి ఫౌండేషన్




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:

నారాయణ పేట జిల్లా,దామర గిద్ద మండలం మల్లారెడ్డి పల్లికి చెందిన 15 రోజుల పసిబిడ్డ పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్లో అడ్మిట్ అవ్వడం జరిగింది.రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే బ్లడ్ ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు.మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ భరద్వాజ్ సాయి చరణ్ కతో రక్తదానం చేసి బాబు ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది.కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం.కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ భరద్వాజ్, సాయి జయంత్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, భరద్వాజ్ , సాయి జయంత్ కుమార్,శివ, సాయి, మోహన్ పాల్గొన్నారు

# మహిళ ప్రజా ప్రతినిధి పట్ల అమర్యాదగా నడుచుకోవడం ఎమ్మెల్యేకు తగదు

**- డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**



మహిళా ప్రజాప్రతినిధి అని విలువనివ్వకుండా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పట్ల అమర్యాదగా నడుచుకోవడం ఎమ్మెల్యే సునీతా రెడ్డికి ఏమాత్రం తగదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆదివారం కౌడిపల్లి మండలం వెంకటాపూర్ ఆర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నాలుగు పథకాల అమలులో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ప్రవర్తించిన తీరు బాగోలేదని మండిపడ్డారు.రాజకీయాల్లో మర్యాద అంటే ఏంటో సువాసిని రెడ్డిని చూసి నేర్చుకోమన్నారు. ఎమ్మెల్యేకు పదవి పై ఉన్న శ్రద్ధ,పేదలకు మేలు చేయడంలో లేదని ఎద్దేవ చేశారు.బడుగు బలహీనవర్గాల ప్రజలతో ఓట్లు వేయించుకొని వారి సమస్యలను పరిష్కరించిన దాఖలే లేవన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం,గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు తప్ప ఆమె అభివృద్ధి చేసింది ఏమిటని ప్రశ్నించారు.నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశాడని, మీరు చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపమన్నారు. ప్రోటోకాల్ విషయంలో జరుగుతున్న రాద్ధాంతం మరే రాష్ట్రంలో లేదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి సర్పంచులకు బిల్లులు చెల్లించ లేకపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి బిల్లులు చెల్లించామని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సమస్య చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడ మైదానంకై యువకుల రిలే నిరాహార దీక్ష

**- సంఘీభావం తెలిపిన ప్రతిపక్షాలు యువజన సంఘాలు**

**జిద్వర్ల జనవరి 28 (ప్రజాజ్యోతి)**



నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో రెయిన్బో వెంచర్ లో గల 10% జిపి ల్యాండ్ ను గ్రామ క్రీడ మైదానానికి కేటాయించి క్రీడ మైదానం ఏర్పాటు చేయాలని మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు యువకులు మంగళవారం ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మండల కేంద్రంలో 2007వ సంవత్సరంలో 207, 217, 218, 219,220,221,222,223,225,245, సర్వే నెంబర్లు 38 ఎకరాల రెయిన్బో వెంచర్ ఏర్పాటు చేశారని ఇందులో ప్లాట్లను విక్రయించి రిజిస్ట్రేషన్ కూడా చేశారని కానీ ఆ వెంచర్ మళ్లీ తొలగించి అగ్రికల్చర్ ల్యాండ్ గా మార్చి హైదరాబాద్ కు చెందిన వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారని దీంతో గ్రామపంచాయతీ రావాల్సిన 10% ల్యాండ్ అన్యాక్రాంతం కావడంతోపాటు ప్లాట్ల రూపంలో కొనుగోలు చేసిన వందల మంది కి తీవ్ర అన్యాయం జరిగిందని రెయిన్బో వెంచర్ ఏర్పాటు అయిన సమయంలో గ్రామపంచాయతీకి రావలసిన 10% ల్యాండ్ గ్రామ క్రీడ మైదానానికి కేటాయించాలని గ్రామ యువకులు మామిడి భాస్కర్ రవీంద్ర వరుణ్ రాజ్ అవినాష్ శ్రీనివాస్ గౌడ్ శివ నందు తో పాటు 50 మంది యువకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ముందు ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరి రిలే నిరాహార దీక్షకు బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు పలు యువజన సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఒకసారి వెంచర్లు ఏర్పాటు చేసిన ల్యాండ్ ను మరల అగ్రికల్చర్ ల్యాండ్ గా ఎలా మారుస్తారని వారు ప్రశ్నించారు స్థానిక ఎమ్మెల్యే ఈ అంశంపై స్పందించి ఇలా ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు చేపట్టి చట్టబద్ధంగా గ్రామపంచాయతీకి రావాల్సిన 10% ల్యాండ్లను క్రీడా మైదానానికి కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. కిటా మైదానం సాధించేవరకు నిరంతరం నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ క్రీడాకారులు యువకులు యువజన సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత వారోత్సవాల సదస్సు

**మోమిన్ పేట్ జనవరి 28 ప్రజా జ్యోతి**



వికారాబాద్ జిల్లా మోమిన్ పేట లోని మంగళవారం నాడు పాత బస్టాండు వద్ద ఆటో డ్రైవర్లకు బైక్ వాహనదారులకు తేదీ 28.01.2025 నాడు మోమిన్‌పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము గారు మాట్లాడుతూ ఆటో నడిపే వాళ్ళు బైకులు నడిపే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి ఆటో వారికి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటుగా ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలి. మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ నడపరాదు. సమాజం లో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించినారు. ఒకవేళ మీరు గాని మీ బంధువులు వ్యాపా రస్తులు గాని సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఎవరైనా బైక్ కొనాలి అనుకున్నా? కారు కొనాలి అనుకున్నా ఫోను లో చూసి కొనవద్దు. మెకానికల్ షాప్ కి వెళ్లి వాహనాలను కొనుగోలు చేయాలి. అంతేకానీ ఆన్లైన్లో కార్లు బైకులు కొంటే మోసా లకు గురి అవుతారు. ఎవరైనా వచ్చి అపరి చిత వ్యక్తులు 92323 0268518 ఈ సిరీస్ నా ఫోన్ నెంబర్ నుండి WhatsApp call bþ©dt DP కాల్స్ వస్తే ఫోన్ మాట్లాడవద్దని సూచించినారు మరియు అపరిచిత వ్యక్తులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంప వద్దని మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు వేయ వద్దు అని సూచించినారు. అందువల్ల ఇలాంటి మోసాలు నమ్మి మీరు మోసపోవద్దుఅని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ Bhalaram, కానిస్టేబుల్స్ శ్రీశైలం, Mallesham పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసమే ఈయుపిఎస్



**జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఇటీవల జనవరి 24న ఆర్థిక శాఖ కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం పై జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా, జిల్లా, మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూపిఎస్ ప్రతులను దగ్ధం చేస్తూ తీవ్ర నిరసనలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.అమృత్ ప్రాథమికోన్నత పాఠశాల పొట్టిపల్లిలో యూపిఎస్ ప్రతులను దహనం చేస్తూ.. మాట్లాడుతూ.. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించా లని గత దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ యుపిఎస్ విధానం తీసుకురావడం ప్రజాస్వామిక మని ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందే తప్ప, ఈ విధానంలో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సామాజిక భద్రత కోణంలేదని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగి తన సర్వీస్ కాలంలో జమ చేసిన ప్రతినెల బేసిక్ ప్లస్ డిఏ లో 10 శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్ కు బదిలీ చేసిన తర్వాతనే ఉద్యోగికి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం అనేది అత్యంత దారుణమైన చర్య అని దీన్ని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నా మని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బసప్ప, టీపీటీఫ్ నాయకులు విజయ్ కుమార్, యూటిఫ్ నాయకులు జగన్మోహన్, అనురాధ పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం



**జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల వ్యవ సాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం యాసంగి 2024 - 25) 01.01.2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టుకోవ దానికి అవసరమైన పత్రాలు:1. పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయినా జిరాక్స్ 2.ఆధార్ కార్డు జిరాక్స్. 3. బ్యాంకు సేవింగ్ ఖాతాజిరాక్స్. 4. పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం. ఈ పత్రాలను మీ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారికి సమర్పించాలి. చివరి తేదీ 31.01.2025..గమనిక (1)01.01.2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీ ఎలా ఏ ) నుండి పొంద బడింది. డిజిటల్ సంతకం అయినా రైతులు అర్హులు. గమనిక (2) గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు..

## అంగరంగ వైభవంగా ఉరడమ్మ లక్ష్మీ మాత మరియమ్మ బోనాల జాతర



జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ న్యాల్కల్ మండలంలో గల మల్గి గ్రామ శివారులో జాతర ఉత్సవాల్లో భాగంగా మరియమ్మ, ఉరడమ్మ దేవతలకు బోనాల ఘనంగా ఊరేగింపు నిర్వ హించారు. స్థానిక భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు, ఆట, పాటలు, ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి జగన్నాథ సామాజికవేత్త కొలన్ నర్సింహారెడ్డి లక్ష్మీ మాత ఆలయం కమిటీ సభ్యులు సిద్దారెడ్డి భూమా రెడ్డి విట్టల్ రాజు సంజు రెడ్డి బీమన్న అర్జున్ యువనాయకులు ప్రతాప్ రెడ్డి జైపాల్ రెడ్డి నర్సింహారెడ్డి దత్తు మారుతి కృష్ణ మహేష్ నగేష్ సునీల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్ప తాగి వాహనాలు నడిపితే జైలే

మోమిన్ పేట్ జనవరి 28 (ప్రజా జ్యోతి)




వాహనదారులకు హెచ్చరిక మోమిన్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు భాగంగా చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని ఈరోజు అనగా మంగళవారం 28.01.2025 నాడు వికారాబాద్ మార్నింగ్ కోర్టులో హాజరు పరచగా అధిక మోతాదులో రీడింగ్ వచ్చిన వారిని 1.చాకలి నరసింహులు తండ్రి మల్లయ్య గ్రామము మేనపల్లి కలాన్ 2. గుజ్జరి అరుణ్ కుమార్ తండ్రి నర్సిలు గ్రామము కేసారం 3. బంటరపు కుమార్ తండ్రి రాములు గ్రామము బార్వాద్ ముగ్గురిని వికారాబాద్ మార్నింగ్ కోర్ట్ మెజిస్ట్రేట్ ఇంచార్జ్ Assistant collector శ్రీమతి ఉమా హారతి గారు తప్ప తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు ఒక రోజు సాధారణ జైలు శిక్షకై రిమాండ్ చేసినారు అని మోమిన్ పేట పోలీసు ఎస్సై శ్రీ అరవింద్ తెలిపినారు

## ఏ.బి.సి.డి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ జోరుగా కొనసాగుతున్న ఉద్యమాలు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 28 :



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షు డు మొగుళ్ళపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనయ్య, ఉపాధ్యక్షుడిగా పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా బిచ్చయ్య ను గ్రామ కమిటీ సభ్యుల మరియు చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు మాసయ్య, చెన్నయ్య, ఆశాయ్య, భీమయ్య, పెంటయ్య, నర్సిలు, మహేష్, వినోద్, మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి చెన్నయ్య, జోగు శ్రీనయ్య, నర్సిలు, మందిపాల్ డిజె కుమార్,చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్,గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అన్ని వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 28(ప్రజా జ్యోతి):



జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు, వసతి గృహాల వార్డెన్ల తో ఏర్పాటు చేసిన సమావేశములో అయన మాట్లాడుతూ జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మొదటి విడతగా మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేర్ పనులు పూర్తి చేశామన్నారు. ప్రతి వసతి గృహంలో చేసిన రిపేరుకు ముందు ఫోటోలు మరియు తర్వాత ఫోటోలు పి పి టి ద్వార పరిశీలించారు. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూఫ్ లీకేజీ, టై లెట్స్ , రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు, త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి , ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులకు నిధులు మంజూరు చేయుటకు అధికారులు స్క్రూటినీ చేసి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సమస్థలు ) సుదీర్, ట్రైని కలెక్టర్ ఉమాహారతి, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, బి సి సంక్షేమ అధికారి ఉపేందర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, పంచాయతి రాజ్ డిప్యూటీ ఇంజనీర్లు మాధవ రెడ్డి, శ్రీనివాస్, నాగ భూషణం ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్.శంకర్**

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 28(ప్రజా జ్యోతి):



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ విధానం పైన ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిం టెండెంట్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనరల్ లో 38, ఒకేషనల్ లో 10ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జనరల్ ద్వితీయ సంవత్సరంలో 3782 మంది సైన్స్ విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులలో మొదటి సంవత్సరంలో 797 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 1336 మంది ప్రాక్టికల్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 29 వ తేదీన , ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 30న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు జనవరి 31 న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి1 సైన్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 3 వ తేది నుండి జనరల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 3 తేదీ నుండి నిర్వహించ బడతాయని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 22 వరకు నిర్వహిస్తామని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్, ప్రింటర్, సీ సీ కెమెరాలతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు బ్యాచ్ ల వారీగా, సబ్జెక్టుల వారీగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్, ప్రాక్టికల్ టైమ్ టేబుల్ వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాళ్ళ దగ్గర నుండి పొందవచ్చునని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షల సమయంలో విద్యార్థు లు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందు చేరు కునేలా విద్యార్థులకు వారి తల్లి దండ్రులు సహకరించాలని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ తగిన ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న ఏఈని ప్రశ్నించిన జర్నలిస్టుపై దురుసు ప్రవర్తన

**- ఏఈ ని సస్పెండ్ చేయాలనీ జర్నలిస్ట్ ల డిమాండ్**

కొల్చారం (ప్రజాజ్యోతి)



మండలంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ అవినీతికి అడ్డు అదుపులేకుండా పోయింది.స్థానికంగా పనిచేసే అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు ఆ ఏఈ రెండేళ్ల ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేయడం బాగా కలిసిస్తోంది. ప్రతి పనికి రేటు కట్టి వసూలు చేస్తున్నాడు. ఏ పని అయినా ఈయన రేటు కుదిరించిన జరుగుతుందన్న ఆరోపణలున్నాయి. అందుకను గుణంగానే ఇదే మండలం లో పనిచేస్తున్న మరో లైన్మన్ను ఇటీవల బదిలీ చేశారు. అయితే అతను అక్క డికీ వెళ్లకుండా పాత స్థానంలోనే పనిచేస్తూ అవినీతి అక్ర మాలకు పాల్పడుతున్నాడు. ఈయనతో ఓ అధికారి కుమ్మక్కై వినియోగదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతు న్నట్టు సమాచారం. ఆ లైన్మన్ ఓ రైతు నుంచి ట్రాన్స్ ఫార్మర్ కోసం రూ.15 వేలు తీసుకున్నట్టు తెలిసింది. అయితే ఆ సొమ్ము సరిపోదని రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు సమాచారం. అంత సొమ్ము ఇచ్చుకోలేని రైతు స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు వెళ్తానని చెప్పడంతో రైతు దగ్గర నుంచి లైన మన్ జారుకున్నట్టు తెలిసింది. ఇంత జేస్తు అవినీతికి పాల్పడుతున్న ఈ అధికారి ఏఈ అహ్మద్ అలీ రెండు రోజుల క్రితం ఉన్న తాధికారుల నుండి ఉత్తమ అవార్డు అందుకున్నాడు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అక్రమాలకు పాల్పడుతు ఆఫీస్ లోనే దర్జాగా నిద్రిస్తున్న ఏఈ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. విషయం తెలుసుకుని న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్ట్ రామకృష్ణను బూతులు తిడుతూ చేయి చేసుకున్న ఏఈ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# నిరంతరం ప్రజల్లోనే ఉంటా ఓడిన గెలిచిన ప్రజా జీవితం కొనసాగుతుంది

**- కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 28

నిరంతరం ప్రజల్లోనే ఉంటా ప్రజాసేవకే జీవితం కొనసాగుతుందని ఓడిన గెలిచిన నిత్యం ప్రజలతోనే ఉంటా అని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్చారం బాబా గార్డెన్ లోకొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ స్వాగతం పలుకుతూ ఇట్టి చెక్కుల మంజూరుకు సహకరించినందుకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇన్చార్జి రాజి రెడ్డికి పాదాభివందనాలు తెలియజేశారు .మండలంలో సుమారుగా 13 గ్రామలకు సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 11. 88.500 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించడం ఎంతో సంతోషకర విషయం అన్నారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో సంవత్సరానికి నాలుగు కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధులు మంజూరు చేస్తే ప్రజా పాలన ప్రభుత్వంలో సంవత్సర కాలంలో 8 కోట్ల 40 లక్షల రూపాయలు పేద ప్రజల కొరకు మంజూరు చేయడం జరిగిందన్నారు సీఎం సహాయనిధి అంటేనే పేదలకు ఎంతో ఉపయోగపడే పథకం కాబట్టి ఇట్టి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ



పేదలకు చేయూతగా సీఎం సహాయనిధి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఈ సీఎం సహాయనిధి నిధులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు కొల్చారం మండలం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని మరియు ఎప్పుడు పిలిచినా కొల్చారం మండలానికి చేదోడుగా ఉంటూ నా వంతు సహకారం అందిస్తానీ సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, సీనియర్ నాయకులు దేవన గారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు పట్లూరి అనిల్ కుమర్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి మల్లేశం, డాక్టర్ బాలరాజ్, జోగిపేట విట్టల్ గౌడ్, జనార్దన్ రెడ్డి, అంజా గౌడ్, గొండ కృష్ణ, బీసీ సెల్ నాయకులు ఆగం గౌడ్, వెంకట్ గౌడ్, విజయ్ కుమార్, మాజీ సర్పంచులు నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజిని), నాగరాణి నర్సింలు, ఎస్టీ సెల్ నాయకులు పాండు నాయక్, వర్ల చంద్రం, తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**- సంఘటనపై రైతులతో వివరాలు తెలుసుకున్నా ఎమ్మెల్యే**
**- అనంతరం ట్రేడర్స్ తో సమావేశం**

నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

అచ్చంపేట పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సందర్శించి నిన్న మార్కెట్ యార్డులో చైర్మన్ భర్తపై సెక్రటరీ పై డైరెక్టర్ పై దాడి చేసిన సంఘటనపై పూర్తి వివరాలు రైతులతో పాటు అధికారులతో కలిసి తెలుసుకున్నారు. అనంతరం అచ్చంపేట మార్కెట్ ట్రేడర్స్ తో మార్కెట్ యార్డులో సమావేశం నిర్వహించి, దాడికి ప్రధాన కారణాలను ట్రేడర్స్ రైతులతో అడిగి తెలుసుకున్నారు. రైతులు గిట్టుబాటుల ధర కల్పించక పోతే నాకు సంప్రదిస్తే ఉన్నత అధికారులతో మాట్లాడి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. అలా కాకుండా రైతులు మార్కెట్ చైర్మన్ భర్తపై డైరెక్టర్లపై అధికారులపై దాడులు చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే సూచించారు. దాడులకు



పూనుకున్న వారిపై చట్ట రిత్యా చర్యలు చేపడుతామని అన్నారు. ఎమ్మెల్యే వెంట గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భర్త మల్లేష్ మాజీ ఎంపీపీ రామనాథం కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

# టిఆర్ఎస్ కార్యకర్త పుట్టినరోజు సందర్భంగా ఆడియో విడుదల

కేశంపేట జనవరి 28(ప్రజాజ్యోతి)

కేశంపేట మండలం మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆడియో విడుదల చేసిన రవీందర్ యాదవ్ కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త కానం ప్రేమ్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు, కేశంపేట మండల మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారి పేరు మీద ఆడియో సాంగ్ ను విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీలో యువ నాయకుల పాత్ర కీలకమని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కణం ప్రేమ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి అందించే సేవలు గొప్పవని కొని ఆడారు. యువశక్తితో పార్టీ నిండి ఉందని, రాబోయే భవిష్యత్తు తరాలకు యువశక్తి సారధ్యము వహిస్తుంది. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ రావు మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి అంజిరెడ్డి నాయకులు జగన్మోహన్ రెడ్డి జమాల్ ఖాన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్ర శేఖర్ నగర్ లో సీసీ రోడ్లను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పేట్ జనవరి 28 (ప్రజాజ్యోతి)



మోమిన్ పేట్ మండల కేంద్రంలో చంద్రశేఖర్ నగర్ కాలనీలో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేం దర్రెడ్డి అన్నారు మంగళవారం మోమిన్పేట్ మండల్ కేంద్రంలో గల చంద్రశేఖర్ నగర్ కాలనీలో శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులతో 40 లక్షల ఎన్ ఆర్ జిఎస్ నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక విధాల కృషి చేస్తుందని అన్నారు వికారాబాద్ జిల్లా అభివృద్ధి చేయడంలో శాసన సభాపతి స్పీకర్ ముందుంటారని అన్నారు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్స్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లు ఫ్రీ కరెంటు గ్యాస్ సిలిండ ర్ 500 కి అందించిన మహా ఘనత ప్రభుత్వం దేనిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుభాష్ గౌడ్ ఏ రాజ్ పాషా షఫీ ప్రభాకర్ అరుణ్ షానావాజ్ బల్వంత్ బందయ్య కృష్ణ ఆనందం బొంబాయి డాక్టర్ రాజేశ్వర్ శ్యామ్ నరేష్ చందు అమీర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మార్షల్ ఆర్ట్స్‌తో ఆరోగ్యం,ఆత్మరక్షణ శారీరక ధృఢత్వం

**- వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాదమి గ్రాండ్ మాస్టర్ పోచయ్య**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)



ఆరోగ్యం, ఆత్మరక్షణతో పాటు శారీరక ధృఢత్వా నికి మార్షల్ ఆర్ట్స్ దోహద పడతాయని, నేటి సమా జంలో అమ్మాయిలు తప్పని సరిగా ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ పోచయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం బాలికల అభ్యున్నతి కోసం నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు బెల్ట్ ఎగ్జామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినులకు బెల్టులు, ప్రశంస పత్రాలను అందజేశారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, నాగరాజు, షాదుల్లా, మురళి, నవీన్, రాజు, స్పందన, ప్రవీణ, నాగేశ్వరి, భవజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతం బాధితుడిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

అడ్డాకుల, జనవరి 28 (ప్రజా జ్యోతి)



అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన చాకలి రాజు గత కొన్ని రోజుల క్రితం పక్షవాతంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంట్లో విశ్రాంతి పొందుతున్న రాజును మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్ రెడ్డి, శ్రీరాములు, బాలరాజు,.శ్రీనివాస్ యాదవ్, భీమ్ రెడ్డి, పురేందర్ రెడ్డి, బొడ్డు రమేష్, మహేష్ యాదవ్, వెంకటేష్, జహంగీర్ గోరి, శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఉన్నత ప్రమాణాలతో గ్రంథాలయాల నిర్మాణం

-అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్/ కంటోంమ్మెంట్ , జనవరి 28 (ప్రజాజ్యోతి):**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో బొల్లారం, తిరుమలగిరి లలో నిర్మాణంలో ఉన్న గ్రంధాలయాలను ఎమ్మెల్యే శ్రీగణేష్ సంబదిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ గ్రంధాలయాలను అత్యున్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, బహుళ అంతస్తులలో నిర్మించి ఒక అంతస్తులో పుస్తకాలు, లాప్‌టాప్ ల లాంటి ఆధునిక వసతులు విద్యార్థులకు కల్పించడంతో పాటు, యుపిఎస్సి లాంటి పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విధ్యార్థులకు మరో అంతస్థులో అత్యున్నత ప్రమాణాలతో కూడిన క్వాలిఫైడ్ ఫాకల్టీతో లెక్చర్స్, గైడెన్స్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా ఈ గ్రంధాలయాలను తీర్చిదిద్దేందకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కంటోన్మెంట్ నియోజక వర్గంలోని ప్రతి పేద విద్యార్థి కార్పోరేట్ కళాశాలలు, లక్షల రూపాయల ఫీజులు తీసుకునే పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లలోని విద్యార్థులతో పోటీ పడి కాంపిటీటివ్ పరీక్షల్లో విజయం సాధించడానికి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తామని, అదేవిదంగా వారి విజయానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎఈ ప్రసాద్, డిఈ బుగ్గయ్యగౌడ్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## డేటా ఇంటెలిజెన్స్ మరియు టిసిజి డిజిటల్ వ్యూహాత్మక సహకారం




**బంజారాహిల్స్, జనవరి28 (ప్రజాజ్యోతి) :**

భారత ఫుట్‌బాల్‌కు ఆటను మార్చే పరిణామంలో, దేశంలో క్రీడ యొక్క పర్యావరణ వ్యవస్థను మార్చడానికి డేటా ఇంటెలిజెన్స్ యొక్క ఖచ్చితమైన అప్లికేషన్ సిద్ధంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుళ భాషలలో ప్రత్యక్షంగా అనువదించబడిన వ్యాఖ్యానాలను కలిగి ఉన్న ఈ ఆవిష్కరణ త్వరలో ఆవిష్కరించబడుతుంది,ఫుట్‌బాల్ ఔత్సాహి కులకు మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. మ్యాచ్‌లు ప్రాంతీయ భాషలలో ప్రత్యక్ష ఏఐ ఆధారిత వ్యాఖ్యానాన్ని కలిగి ఉంటాయి. డి ఎఫ్ బి మరియు టి సి జి డిజిటల్ సంయుక్త ప్రకటన ప్రకారం,ఈ సాంకేతికత రాబోయే నెలల్లో భారతదేశంలో ప్రారంభ మవుతుంది, ఇది ఫుట్‌బాల్‌ను మరింత అందుబాటులోకి తీసుకు రావడంలో మరియు విభిన్న ప్రేక్షకులకు ఆకర్షణీయంగా మార్చడం లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. శిక్షణా సెషన్‌లు, యువత మ్యాచ్‌లు మరియు దిగువ-డివిజన్ ఆటలతో సహా అట్టడుగు స్థాయిల నుండి యువ ప్రతిభను పరిశీలించడానికి ఏఐ ఆధారిత వీడియో విశ్లేషణలు ఉపయోగించబడతాయి. ఆశాజనక ఆటగాళ్లను గుర్తించడం మరియు పెంపొందించడం ద్వారా, ప్రపంచ ఫుట్‌బాల్ వేదికపై భారతదేశం యొక్క ఉనికిని బలోపేతం చేయడం ఈ చొరవ లక్ష్యం అన్నారు.

# ఎర్రజెండా పేరు చెబితే భూస్వాముల గుండెల్లో దడ

- పేదల కోసం ఎర్రజెండా నిత్య పోరాటం
- గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాల్సిందే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చేవెళ్ల జనవరి 28(ప్రజా జ్యోతి):**

ఎర్ర జెండాను భూస్వాములు దోపిడి దారులు చూస్తే బెదురుకుంటారని ఎర్ర జెండాను చూస్తే నిరుపేదలు హత్తుకుంటారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్ లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె రామస్వామి అధ్యక్షతన చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి నిర్వహించగా ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై వారు మాట్లాడుతూ... ఎర్ర జెండా భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వసంతాలోకి అడుగుపెడుతున్న ఏకైక జెండా ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. కమ్యూనిస్టులకు అధికారం లేకపోయినా పదవులు లేకపోయినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప సిద్ధాంతం కమ్యూనిజం అని ఆయన కొనియాడారు. కమ్యూనిజం సిద్ధాంతంతో అనేక దేశాలలో సోషలిస్టు రాజ్యాలు ఏర్పడినాయని దోపిడి కోటలను కూల్చి పేదల రాజ్యాన్ని నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు. భూస్వాములు పెట్టుబడిదారులు దగా కోర్లు భూ దందాలు చేసే వారి పట్ల సింహ స్వప్నంగా ఉండే కమ్యూనిస్టు పార్టీ పేదల కన్నీళ్లు తుర్చడానికి భారత గడ్డపై ఏర్పడిందని ఆయన అన్నారు. భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తికై నాడే నిజాం రాజుకు వ్యతిరేకంగా బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఎర్రజెండా ఏనాడు ప్రభుత్వాలకు రాజీ పడలేని గొప్ప సిద్ధాంతం కమ్యూనిజం అని ఆయన అన్నారు. ఎర్రజెండా పేదలకు అండ దండ ఎర్ర జెండానే లేకపోతే భూస్వాములు పెట్టుబడిదారులు ఈ బడుగు జీవులను బ్రతకనిచ్చేవారు కాదని ఎర్రజెండా భారత గడ్డపై ఏర్పడిన తర్వాతనే సామ్రాజ్య వాదులను రాజరిక వ్యవస్థలను దోపిడీని కులదొసి కార్మికులకు పేదలకు హక్కులను సాధించిన గొప్ప పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. అసెంబ్లీలో పేదల కార్మికుల సమస్యలను ప్రస్తావించే కమ్యూనిస్టు పార్టీ తరఫున గెలిచిన నేను మాత్రమే మాట్లాడుతున్నాను అని మిగతా సభ్యులంతా రాజకీయాలు పరస్పర ఆరోపణలకు కాలయాపన చేస్తున్నారని ప్రజల సమస్యలను సమగ్రంగా చర్చించి పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన పేదల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోతు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం, సామిడి శేఖర్ రెడ్డి, టి రామకృష్ణ, చేవెళ్ల సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య, శంకర్పల్లి మండల కార్యదర్శిపి సుధీర్, నాయకులు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, కే చందు యాదవ్, రైతు సంఘం నాయకుడు సుధాకర్ గౌడ్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ప్రజానాట్యమండలి నాయకుడు సుభాన్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా కార్యవర్గ నిర్వాహక అధ్యక్షులు మంజుల, ఇన్సాబ్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు మక్బూల్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, బిఓసి జిల్లా నాయకుడు ప్రభాకర్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఆనంద్ బాబు కు అభినందనల వెల్లువ



**సికింద్రాబాద్/ కంటోంమ్మెంట్ జనవరి 28.( ప్రజా జ్యోతి)**

నగరం లో అతిపెద్ద కూరగాయల మార్కెట్ యార్డుగా గుర్తింపు పొందిన బోయిన్పల్లి మార్కెట్ కమిటీకి ఘన చరిత్ర ఉంది. సికింద్రాబాలోని మోండా మార్కెట్ తరలింపుతో ఏర్పాటైన బోయినపల్లి మార్కెట్ యార్డు రాష్ట్రంలోనే కాదు దేశం లోనే అతి పెద్ద కూరగా యల మార్కెట్ కావడం విశేషం అంతేకాదు ప్రధాని నరేంద్రమోడీ దృష్టిని ఆకర్షించి చరిత్రలో నిలిచింది. ఈ మార్కెట్ యార్డ్ నగరంలోని పలు రైతు బజార్లు, మార్కెట్ యార్డ్‌ల నిర్వహణ బోయినపల్లి మార్కెట్ కమిటీ పరిధిలోకే వస్తుంది. ఈ నేపథ్యంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్, సభ్యుల ఎంపిక ఎంతో ప్రాధాన్యం ఉంటుంది అలంటి మార్కెట్ కమిటీకి తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వం ఎట్టకేలకు మార్కెట్ కమిటీని ప్రకటించింది. ఛైర్మన్ గా ఆనం ద్ బాబు, వైస్ ఛైర్మన్ గా డీబీ దేవేందర్లతో పాటు మరో 12 మంది సాధారణ సభ్యులు, నలుగురు ఎక్స్ అఫీషియో సభ్యులతో పాటు మొత్తం 18 మం దితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల కార్య దర్శి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈనేపథ్యం లో సోమవారం బోయినపల్లి మార్కెట్ యార్డ్ లో నూతన మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమం మార్కెట్ యార్డ్ ఉన్నత శ్రేణి అధికారి వెంకన్న అద్వర్యం లో స్థానిక కంటోంమ్మెంట్ నియోజకవర్గం MLA శ్రీ గణేష్ సమక్షం లో జరిగింది ఈ సందర్భంగా వెంకన్న ముందుగా ఛైర్మెన్ ఆ ఆనంద్ బాబు తో ఆతరువాత వైస్ ఛైర్మన్ గా డీబీ దేవేందర్లతో ప్రమాణస్వీకరము చేయించి అంతరం మార్కెట్ కమిటీ సభ్యులు సాయి శరత్, దోమల సంతోష్ కుమార్, సంతుజూ లియస్ .రామన్, బుచనపల్లి కృష్ణ రెడ్డి, కాసారం దుర్గేశ్ గౌడ్, సిద్ధాపురం ఆకాశ్ రెడ్డి, అజాజ్ పాషా నల్లొల్ల రాజేందర్, అస్లామ్ సోఫి, గౌతం ఛానెల్, ప్రభాకర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు,అంతరం MLA శ్రీగణేష్ మార్కెట్ కమిటీ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు,బాధ్యతలు సీకరించిన ఛైర్మెన్ రాగిరు ఆనంద్ బాబు ను ఛైర్మెన్ కుర్చిలోకి ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ నేపథ్యంలో నియమితులైన మార్కెట్ కమిటీ ఛైర్మన్, రాగిరు ఆనంద్ బాబుకు మంగళవారం అభినందనల వెల్లువలా సాగింది నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘము ప్రతినిధులు,మార్కెట్ యార్డ్ వ్యాపారస్తులు హమాలీ , ఆటో యూనియన్ సంఘల ప్రతినిదులు పాల్గొని ఛైర్మన్, రాగిరు ఆనంద్ బాబు ను శాలువా, బొకే లతో సత్కరించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. బాణాసంచా పేల్చారు. ఛైర్మన్, రాగిరు ఆనంద్ బాబు కు పదవి దక్కినందుకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఛైర్మన్, రాగిరు ఆనంద్ బాబు మాట్లాడుతూ తనకు రాష్ట్ర పదవి వచ్చేలా సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు, స్థానిక MLA శ్రీగణేష్ , మల్కాజిగిరి మాజీ MLA మైనంపల్లి హనుమత్ రావుకు కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకముంచిన అన్ని వర్గాల ప్రజల ఆశయాలను వమ్ము చేయనని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ వెంకన్న ,అసోసియేషన్ సభ్యులు సోమదేవేందర్ రెడ్డి ,ప్రభాకర్ మిర్యాల శ్రీనివాస్,చంద్రమోహన్ రెడ్డి, బొంతల సత్య నారాయణ , మధు, అంజి తదితరులు పాల్గున్నారు

## గోపి నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్ను పెన్సిల్స్ వితరణ

**–హైదరాబాద్ బిల్డర్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారావు**

**శేరిలింగంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రముఖ బిల్డర్ కృష్ణారావు సహకారంతో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ గోపి నగర్ ప్రభుత్వ పాఠశాల లో నోట్ బుక్స్ పెన్ను పెన్సిల్స్ విద్యార్థులకు వితరణ.శేరిలింగంపల్లి పేదల బస్తీ అయిన ఆలిండ్ ఎదురుగా గోపి నగర్ ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలకు నోట్ బుక్స్ పెన్ను పెన్సిల్స్ ప్రముఖ బిల్డర్ కృష్ణ రావు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఫౌండర్ పేరియంటైన ఆర్కే సాయన్న ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్ పంచడం జరిగింది. శేరిలింగంపల్లి బిసి ఉపాధ్యక్షులు డాక్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జంగం గౌడ్ పాల్గొన్నారు. బిల్డర్ కృష్ణ రావు,అధ్యక్షులు బేరీ రామచందర్ యాదవ్ గోపి నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించి విద్యార్థుల కొరకు పాటుపడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ... పేద పిల్లలు చదువుకొని పైకి రావాలని పేద కుటుంబాలకు ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అత్యవసరమని ఇందులో పాఠశాల నుండి కాలేజీ వరకు ఉన్న చదువును అభ్యసిస్తేనే అభివృద్ధి చెందుతారని అదేవిధంగా తల్లిదండ్రులు కూలీ లాలీ చేసుకొని అయినా రిక్షాలు నడిపిం చైనా ఆటోరిక్షాలు నడిపించైనా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కాలేజీల్లో హాస్టల్లో తప్పక చదివించాలని బేరి రామచందర్ పేరెంట్స్ ను కోరడం జరిగింది ఇల్లు కట్టటానికి బేస్ మెంట్ ఎంత ముఖ్యమో ప్రాథమిక పాఠశాల చదువు కూడా అంతే ముఖ్యం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తప్పనిసరిగా ప్రతి పేద పిల్లలు బాలబాలికలు అందరూ చదవాలని ఆ తర్వాత తల్లిదండ్రుల సహకారంతో కాలేజీ చదువులు కూడా చదవాలని ఉద్బోధించారు ముఖ్యంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల బాధ్యత పిల్లలకు వచ్చారా పోయారాన్ని అనుకోకుండా ముందు జీవితంలో గుర్తుంచు



కునేలాగమీ పాదాలకు నమస్కరించేలాగా వారిని చదివించి ప్రయోజకులుగా చేసి సమాజంలో మీ పేరు నిలబెట్టేట్లు బాధ్యతగా చదివించాలని ప్రార్థించారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదలకు నిరుపేదలకు విద్య వైద్యం ఉపాధి తప్పనిసరి కాబట్టి ప్రభుత్వాలు పేదలు ఎస్సీ ఎస్టీ బీసీలు ఉన్నారు దయచేసి వీళ్లకు ఉపాధి కల్పిస్తే కొంతవరకు బ్రతకగలుగుతారు ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన పథకాలు అమలు జరగటం లేదు కనీసం పిల్లలకు బాత్రూం లేని స్కూల్ ఎన్నో ఉన్నాయి దయచేసి ప్రభుత్వం బాధ్యతగా ఈ పనులు చేయించాలని గోపి నగర్ స్కూల్ ద్వారా ప్రభుత్వానికి అభ్యర్థించడం జరిగింది. సమాజంలో కృష్ణారావు వంటి ధనవంతులు కూడా వాళ్ళ దయతో పేదలకు కొంత సాయం చేస్తున్నందుకు కృష్ణారావుకి ధనవంతుల దయానికానికి అభివందనాలు తెలియజేశారు టాటా వంటి మహనీయులు కూడా చదువు కోసం పిల్లలకు సహాయం చేస్తున్నారు ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు, ఉపాధ్యాయులకు, హెడ్మాస్టర్ కి ధన్యవాదాలు తెలుపుతూ పేదల బస్తిని అభివృద్ధి పథంలో నడవటానికి మంచి విద్య బోధించాలని వీరి రామచంద్ర యాదవ్ అభ్యర్థించారు.గణతంత్ర దినోత్సవ సందర్భం గా ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్మీ సర్వీస్ మెన్ యూనివర్సిటీ ఉద్యోగి, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులుగా సందేశమిస్తూ తాను గోపి నగర్ లో 41 సంవత్సరాల నుంచి నివాసముంటున్నానని పేదలతోనే బ్రతకాలని ఆశిస్తూ ఈ స్కూల్ ఫౌండర్ గా కూడా నా మీద కూడా బాధ్యత ఉందని తెలిపారు. .

## రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి అక్షిత

**– అథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్, అవార్డు బహూకరణ**

**– అక్షితకు వెల్లువెత్తిన అధికారుల ప్రశంసలు**



**యాచారం, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో తనదైన నైపుణ్యంతో రాణించి రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి ప్రశంసలు వెల్లువెత్తాయి. యాచారం జడ్పీ హైస్కూల్ కు చెందిన అక్షిత గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఏడవ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ లో 100 మీటర్స్, 200 మీటర్స్, లాంగ్ జంప్ విభాగాల్లో అక్షిత విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. నిర్వాహకులు అక్షితకు గోల్డ్ మెడల్, అవార్డును బహుకరించారు.చరవాణి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సిఐ నరసింహారావు, హెచ్ఎం నరసింహ, పిడి మల్లేష్, టీచర్లు అక్షితను ప్రశంసించి అభినందించారు.ఏ రంగంలోనైనా నిరంతర పట్టుదల, సాధన వల్లే అద్భుతాలను సృష్టిస్తారని సాధించాలన్న సంకల్పం ముందు ఏదైనా చిన్నదే అవుతుందని ఇందుకు అక్షిత నిదర్శనం అన్నారు. విద్యార్థులంతా క్రీడల్లో అక్షితను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 17 నుంచి చెన్నైలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు పిడి మల్లేష్ తెలిపారు. క్రీడా స్ఫూర్తిని మరింత అత్యద్భుతంగా ప్రదర్శించి జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తా



**– దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి**

**– అందుల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధిపై మంత్రి సమీక్ష**

**– జోగుపేట గాంధీ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.**

**– స్టేడియంలో మల్టీపర్పస్ స్టేజ్ ఏర్పాటు.**

**సంగారెడ్డి ,జనవరి 28, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ జిల్లాలోని తలమానికంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ జోగిపేట మున్సిపల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందోల్ మున్సిపాలిటీ పరిధిలోని అందోల్ జోగిపేట పట్టణాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన తీసుకురానినట్లు మంత్రి ప్రకటించారు. అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసి అందోల్ చెరువులో బోటింగ్ సౌకర్యం ఇతర వినోద కార్యక్రమాల కల్పనకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అందోల్ చెరువు కట్ట పై పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన శాఖ అధికారులను ఆదేశించారు. అందోల్ ట్యాంక్ బండ్ పర్యటకుల కోసం బోటింగ్ సౌకర్యం రెస్టారెంట్ ఏర్పాటు,



ట్యాంక్ బండ్ యుటిఫికేషన్ వాకింగ్ ట్రాక్ నిర్మాణం పై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సమీక్షలు పట్టణంలో నిర్మిస్తున్న ఆధునిక లైబ్రరీ మున్సిపల్ ఆఫీస్ పనుల పురోగతిపై చర్చించారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో ఉన్న గాంధీ పార్క్ ఆధునికరణ పనులు వెంటనే పూర్తయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. అందోల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి యు ఎఫ్ ఐ డి సి) నుండి 30 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై మంత్రి చర్చించారు. మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనల్లో ఆందోల్ లో నిర్మిస్తున్న ప్రతిపాదిత ఏం ఫార్మసీ కళాశాల, ఇతర విద్యాసంస్థల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. స్థానిక ఆర్డిఓ రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ బ్యాంకును సమకూర్చాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్డిఓ పాండు నాయక్ , పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి కుమార్, ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంగళవారం..మా తల్లి

**– కొండపోచమ్మకు భక్తుల రద్దీ**



**జగదేవపూర్: జనవరి28(ప్రజాజ్యోతి)**

కొత్త కుండలు.. వేప కొమ్మలు.. బంతిపూల దండలు.. తీరొక్క రంగుల పూల దండలతో తయారుచేసిన కొండపోచమ్మ బోనాలు.. మహిళలు నెత్తినెత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య లయబద్ధంగా నాట్యం చేస్తుంటే కొండపోచమ్మ ఆలయ ప్రాంగణమంతా భక్త పరవశం నెలకొంది. మంగళవారం కొండపోచమ్మ ఆలయ ప్రాంగణం మొత్తం అమ్మవారి నామస్మరణతో మారు మోగింది. జగదేవపూర్ మండలంలోని శ్రీ కొండపోచమ్మ జాతర ఉత్సవాలు గత వారం ప్రారంభం కాగా మంగళవారం అమ్మవారి చెంతకు సుమారు ఇరవై వేలకు పైగా భక్తులు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారని ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు.ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.కొండపోచమ్మకు వచ్చే భక్తులు కొత్త కుండలో నైవేద్యం వండి బోనాన్ని తయారు చేశారు. అనంతరం మహిళలు బోనాలు నెత్తినెత్తుకొని డప్పు చప్పుల మధ్య నాట్యం చేస్తూ అమ్మవారి చెంతకు చేరుకొని నైవేద్యాన్ని సమర్పించి ఆశీస్సులు పొందారు. అలాగే తల్లి పోచమ్మకు ఒడిబియ్యం పోయడానికి భక్తులు పోటీపడ్డారు. మొక్కిన భక్తులు తల్లి చెంతకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తొట్టెల కలగాలని భక్తులు అమ్మవారి గుడి పక్కన ఉన్న చెట్టుకు తొట్టెలా కట్టారు. వేలాది మంది భక్తులు ముడుపులు కట్టారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

జగదేవపూర్: జనవరి28(ప్రజాజ్యోతి)

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు ప్రోత్సహించి నట్లయితే చర్యలు తప్పవని ఐసిడిఎస్ అధికారులు హెచ్చరించారు. మంగళవారం జగదేవపూర్ మండలం లోనీ ఇటిక్యాల గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని తెలుసుకున్న అధికారులు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ.. బాల్యవివాహాము చేసుకుంటే శరీరకంగా మరియు మానసికంగా ఆర్థికంగా బాలికలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. చైల్డ్ మ్యారేజ్ నిరోధ చట్టం ప్రకారం బాలికలకు 18 సం,, బాలుర కి 21 సం,, పూర్తి గా నిండిన తర్వాత వివాహాలు జరిపించాలని తల్లిదండ్రులకు, గ్రామస్తులకు సూచించారు. ఒకవేళ చట్టాన్ని అతిక్రమించినచో పోక్సో చట్టం ప్రకారం బాలుర పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాలికల పెళ్లికి సహకరించిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారులు, షీ టీం బృందం, ఆర్ ఐ, చైల్డ్ లైన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిన్నకోడూర్ నూతన తహశీల్దారుగా హరి కిరణ్ కుమార్

చిన్నకోడూర్, జనవరి 28(ప్రజా జ్యోతి):



తహశీల్దార్ గా హరి కిరణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నరు. ఇంతకుముందు పనిచేసిన విజయలక్ష్మి తన సొంత జిల్లా మహబూబ్ నగర్ కు బదిలీపై వెళ్లారు. మిడిదొడ్డి మండలం లో పనిచేసిన హరి కిరణ్ కుమార్ చిన్నకోడూర్ కు బదిలీపై వచ్చారు.

## బెజగామ గ్రామంలో హరిహర లిఖిత మహాయజ్ఞం

**చేసుకున్న సేవే శాశ్వతం: భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

రాయపోల్ జనవరి 28 ప్రజాజ్యోతి



గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ కొట్లాది హరిహర లిఖిత సంఖ్యకు శ్రీకారం చుట్టి గ్రామ, గ్రామాన తిరిగి వందలాది భక్తులచే రామ, శివ నామాలను లిఖింపజే పిస్తున్నారు. ఈ తరుణం లో మంగళవారం గజ్వేల్ మండలం బెజ గామ గ్రామంలోని హనుమాన్ మందిరంలో హరిహర లిఖిత మహాయజ్ఞం నిర్వ హించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. దేవాలయంలో భక్తులచే 2గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామ, శివ నామాలను లిఖింపజెయించారు. అక్కడే లిఖించి రామకోటి రామరాజు గారికి అందజేశారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రతిరోజు భగవన్నామ స్మరణ చేయాలన్నారు. చివరికి తోడుండేది మనం చేసుకున్న పుణ్యమే అన్నారు. ఈ నామాలను త్వరలో శృంగేరి పీఠంకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల సీతారాములు, శ్రీను, కొమురయ్య, శ్యామ్, స్వామి, ఆంజనేయులు, సురేందర్, నర్సింలు, నాచగిరి, ముత్యం పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రాష్ట్ర బీకెఎమ్ యు అధ్యక్షుడు కలకొండ కాంతయ్య**

శామీర్ పేట్, జనవరి 28,(ప్రజాజ్యోతి)



ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని రాష్ట్ర బికెఎమ్ యు అధ్యక్షుడు కలకొండ కాంతయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షుడు తప్పెట్ల రాములు గౌడ్ అధ్యక్షతన సోమవారం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లోటుపాటు లేకుండా పారదర్శకంగా ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు, సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు డ్రామాగా మారాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు, గ్రామ సభల పేరుతో చేస్తున్న డ్రామాలను ఆపేసి అర్హులైన వారందరికీ పథకాలను వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామీణ పేదలకు రావాల్సిన సంక్షేమ పథకాలు పెన్షన్లు, మహిళలకు 2500 రూపాయలు వెంటనే అమలు చేయాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పక్కట్బందిగా అమలు చేయాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని అన్నారు. ప్రతీ రోజుకు 600 రూపాయల చొప్పున ఇవ్వాలని, పనులు చేసిన చోట మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయలు, వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్స్ ఎంపిటిసి తోటపల్లి శంకర్, జిల్లా బికేఎంయు ఉపాధ్యక్షురాలు కాసోజి మహాలక్ష్మి, బండ్ల నరేంద్ర చారి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి స్వరూప నాయక్, బి కే ఎమ్ యు జిల్లా నాయకులు షేక్ అజీత్,కే జయమ్మ జి నర్సమ్మ, కే నర్సమ్మ, బొందయ్య, నీలిమ,కేశవరం సిపిఐ కార్యదర్శి బొమ్మలపల్లి వెంకటేష్, బొమ్మల పల్లి శ్రీశైలం,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**- కలెక్టర్ అధ్యక్షతన అధికారుల సమన్వయ సమావేశం**

**- పరీక్షా సమయానికి అనుకూలంగా బస్సు సర్వీసులు నడపాలి**

**- పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు**

సంగారెడ్డి జనవరి 28 ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-



మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారుల ను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 54 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీసీ కెమెరాల నిఘా లో పరీక్షలు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి 3 వ తేదీ నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ ఒకేషనల్ కోర్సులకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్చ్ 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే ప్రధాన పరీక్షలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు .ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో పరీక్షలకు 15వేల 984 మంది విద్యార్థులు, ఒకేషనల్ పరీక్షలకు 1681 మొత్తం 17665 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నట్లు, ద్వితీయ సంవత్సరం పరీక్షకు జనరల్ విభాగంలో 17,057, ఒకేషనల్ పరీక్షలకు 1431 మొత్తం 18488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ తీసుకెళ్లడం నిషేధం అన్నారు. పరీక్షల నిర్వహణలో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సమస్య , పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ కోసం సిటింగ్ స్క్వాడ్స్ బృందం ,సిట్టింగ్ స్క్వాడ్ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇన్విజిలేటర్లను తగినంత మందిని ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డ్ అధికారులకు సూచించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖల అధికారులదని , అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, డివిజన్ల వారీగా ఆర్డీవోలు సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల ప్రిన్సిపల్స్ పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి టాయిలెట్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులతో అందుబాటులో ఉండేలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా ఆయారూట్లలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా బస్సు సర్వీస్ లను నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరగనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయం మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ సెషన్ మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు రెండవ శనివారం, ఆదివారాలు సెలవు దినాలు కలుపుకొని నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల ప్రిన్సిపల్స్ చేపట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు అక్రమాలు జరగకుండా అవసరమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేపట్టాలని పోలీసు ఇంటర్ బోర్డు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ చంద్రశేఖర్ ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి ,పోస్టల్ శాఖ సూపరెంట్ మురళి, ఆర్డీవో అరుణ, జిల్లాలోని వివిధ డివిజన్ల ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా రాష్ట్రంపై కేంద్రం వివక్షత చూపుతూనే ఉంది

**- పద్మ అవార్డుల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది**

**- తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**




**కూకట్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :**

ఇందిరా గాంధీ పైన, తెలంగాణ పాటల గొంతుక గద్దర్ పైన కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఖండిస్తూ ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ ను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ గురించి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఆయన ఒక కేబినెట్ మినిస్టర్ అని మరచి మాట్లాడు తున్నారు. రైట్ వింగ్, భారతీయ జనతా పార్టీ భావజాలం ఉన్న వాళ్ళకే పద్మ అవార్డులు ఇస్తాం అనే విధంగా ఆయన మాట్లాడుతున్నారు. అయితే బీజేపీ పాట పాడిన వారు, బీజేపీ గొంతు పలికిన వారికే అవార్డులు ఇస్తారా బీజేపీ భావజాలం, ఆపార్టీ నేతలకు అవార్డులు ఇవ్వాలని రూల్ ఏమైనా ఉందా, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను తెలంగాణ సమాజం క్షమించదని, తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా ఈటల రాబోతున్నాడు, తన ప్రాధాన్యత తగ్గిపోతుందని సంజయ్ ఫ్రస్టేషన్లో మాట్లాడుతున్నాడుతున్నారని అన్నారు. పద్మ అవార్డు గద్దర్ కి అలంకారం కాదు, పద్మ అవార్డుకే గద్దర్ అలంకారం అని అన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు గద్దర్ పాట వినిపిస్తుందని ఎవరు అవునన్నా కాదన్నా ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని అన్నారు. గద్దర్ గజ్జె కట్టి ఉద్యమం ఉవ్వెత్తున నడిపిననాడు చెడ్డీలు వేసుకొని గోటీలాట అడుకున్న పిల్లబచ్చగాడూ కూడా నేడు అయన గురించీ మాట్లాడు తుంన్నారని, కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నోడు నీ పార్టీలోనే ఉండు రేపో మాపో మీకు బాస్ కూడా అయితాడని ఎద్దేవా చేశారు. గద్దర్ పీపుల్స్ వారులో పాటలు పాడిండు తప్ప తుపాకీ పట్టుకొని చంపలేదని, అబద్దాలు చెప్తే అతికినట్టు ఉండలన్నారు. తెలంగాణ కేంద్రానికి ఇచ్చింది ఎంత మీరు తెలంగాణకు ఇచ్చిందెంత తెలంగాణ రూపాయిస్తే, ముక్కుకుంటా.. మూలుగుకుంటా.. మీరు తెలంగాణకు ఇచ్చేది 0.43 పైసలు ఇచ్చారని అన్నారు. తెలంగాణ గడ్డ మీద పుట్టి, నీ పార్టీ ఇప్పటిదాకా విభజన చట్టంలోని ఒక్క హామీ ఐనా నెరవేర్చక పోయినా నోరు మెదపని మీరు ఇప్పుడు పేదలకు లబ్ధి చేసే పథకాలకు మోకాలను అడ్డుపడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

# గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**- తెలంగాణ మాల మహానాడు మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్. సోక్కం స్వామి**



**రాయపోల్ జనవరి 28 ప్రజాజ్యోతి:**

ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మాల మహానాడు మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం రాయపోల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులు ప్రకటనలో గద్దర్ పేరు ప్రస్తావన వస్తే బరాబర్ గద్దర్ కు ఎట్లా అవార్డు ఇస్తాం. బిజెపి కార్యకర్తలను చంపిండు, చంపిన వారిపై పాటలు పాడిండు. నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్ కు ఎందుకు ఇవ్వాలంటూ తీవ్రంగా విమర్శించాడు. అంటే బిజెపి భావాజలం ఉండి బిజెపి నాయకులకు గులాంగిరి చేసిన వారికే అవార్డులు ఇస్తారా బండి సంజయ్ కి గద్దర్ నక్సలైట్ బాబాజాలం ఇప్పుడు కనిపించిందా? మీకు గతంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలని మిమ్మల్ని స్వయంగా గద్దర్ కలిసినప్పుడు భావజాలం కనిపించలేదా? గద్దర్ మృతి చెందినప్పుడు స్వయంగా హెూంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో గద్దర్ చేసిన పోరాటాలు, పాటలు కీర్తిస్తూ లేఖ రాసినప్పుడు నక్సలైట్ భావాజాలం కనిపించలేదా? అలాగే సమతా మూర్తి రామాంజనేయ విగ్రహావిష్కరణలో ప్రధానమంత్రితో కలిసి గద్దర్ కూడా పాల్గొన్నారు. అప్పుడు గద్దర్ నక్సలైట్ బావజలం కనిపించలేదా? ప్రస్తుతం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కూడా నక్సలైట్ బావజలం ఉన్న అనే వ్యక్తే కదా ఆయనకు ఎలా ఎంపీ టికెట్ ఇచ్చారు? ఇప్పుడు రాష్ట్ర అధ్యక్ష పదవిలో పోటీలో ఎందుకు అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పద్మ అవార్డు ఇచ్చిన మందకృష్ణ మాదిగ కూడా నక్సలైట్ భావజాలం ఉన్న వ్యక్తి కదా ఆయనకెలా ఇచ్చారని ప్రశ్నించారు. గద్దర్ తన జీవితాంతం అవార్డుల కోసం రివార్డుల కోసం ఎప్పుడు పాకలాడలేదని, ఎవరి మెప్పుకోసం బానిసలాగా పనిచేయలేదన్నారు. గద్దర్ కు ప్రజలు ఇచ్చిన గద్దర్ అనే పేరే పెద్ద అవార్డు. దానికి మించిన అవార్డు ఉందాన్నారు. ఎంతో ఉన్నత చదువులు చదివి కూడా ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసి ప్రజల కోసం కాలికి గజ్జకట్టి భుజాన గొంగడి వేసుకోని ప్రజలను చైతన్యపరచాడు. చంద్రబాబు నాయుడు గద్దర్ పై కాల్పులు జరిపినప్పుడు బిజెపి నాయకుడు దత్తాత్రేయ ఎందుకు కౌగిలించుకున్నాడు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, పార్లమెంట్ ముందు అంబేద్కర్ విగ్రహం పెట్టాలని ఎల్ .కె.అద్వానీని కలిసినప్పుడు గద్దర్ నక్సలైట్ బాబాజాలం గుర్తుకు రాలేదా? గుజరాత్ నాయకుల చెప్పులు మోస్తూ, టీలు అందించే మీకు గద్దర్ ను విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. గద్దర్ జీవితాంతం కుల మతాలకతీతంగా సబ్బడ వర్గాల ప్రజల కోసం దళిత బహుజనుల ఆత్మగౌరవ పోరాటం కోసం బుద్ధుడు, పూలే, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశాడు. వెన్నులో తూటాలను దాచుకొని ప్రజల కోసమే పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేసిన మహెూన్నతను వ్యక్తిని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గద్దర్ ను అవమానపరిచినందుకు బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు దౌల్తాబాద్ అధ్యక్షులు బొల్లం రాజేష్, నాయకులు సొక్కం స్వామి, రాంపల్లి విష్ణు, శ్రీరాముల సుధాకర్, శ్రావణ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజ్ఞప్తి కి స్పందించిన మంత్రి

**-మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగు లోకి నీటి విడుదల**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపిన**

**-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**





**తొగుట జనవరి28 (ప్రజా జ్యోతి):**

కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి చేసిన విజ్ఞప్తి కి స్పందించారు.. ఈరోజు ఉదయమే మంత్రిని కలిసిన కొత్త ప్రభాకర్ రెడ్డి పంట పొలాలు ఎండిపోతున్నాయని,కూడవెల్లి జాతర సందర్భంగా వాగు నీళ్లు లేక వట్టి పోయిందని, కూడవెల్లి వాగుతో పాటు రామాయంపేట, చిన్న శంకరంపేట కాలువలలోకి మల్లన్న సాగర్ జలాలు విడిచి దుబ్బాక నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలు కాపాడాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి కి స్పందించిన మంత్రివర్యులు వెంటనే నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు. వాగు ప్రవహిస్తున్న ందున వాగు పరివాహక రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. తాను చేసిన విజ్ఞప్తి కి స్పందించి నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిన్న శంకరంపేట, రామాయంపేట కాలువలకు నీటిని విడుదల చేయాలని, చిన్న కాలువలను పూర్తి చేయాలని కోరారు.

# మల్లన్న ను దర్శించుకున్న ఎర్రోల్ల శ్రీనివాస్



**కొముురవెల్లి ప్రజాజ్యోతి :**

కొముురవెల్లి మల్లికార్జున స్వామిని మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ మాజీ డాక్టర్ ఎర్రోల్ల శ్రీనివాస్ శ్రీ కొముురవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొముురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం అద్భుతంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మళ్లీ పూర్వ వైభవం వస్తుంది అని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్, ఆలయ సూపరిం టెండెంట్ రాములు, ఆంజనేయులు, తాండ్ర సాగర్, విరాట్ బాబు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కొమురవెల్లి ప్రజాజ్యోతి :

కొమురవెల్లి మండలం కేంద్రానికి చెందిన బొచ్చు బాల్ లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మంగళవారం 5000వేల రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి నా వంతు సహాయకారంగా సహాయం అందించడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో కొమురవెల్లి జెడ్పీటీసీ మాజీ సభ్యులు సిలివేరు సిద్ధప్ప, కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులు గౌడ్, ఏర్పుల మహేష్, కొండ శ్రీధర్, సార్ల సురేష్, సిలివేరు కనకమల్లేశ్, గజ్జె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంజెపి విద్యార్థి ఎంపిక

రాయపోల్/ దౌల్తాబాద్ జనవరి 28 ప్రజాజ్యోతి:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ -19 జాతీయ స్థాయి హాకీ పోటీలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల దౌల్తాబాద్ విద్యార్థి ఆర్. అమృత రావు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇటీవల నల్గొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 29 వ తేదీన జారండ్ రాష్ట్రం రాంచీలో జరిగే పోటీలలో తెలంగాణ హాకీ జట్టు తరపున పాల్గొంటారని అన్నారు. జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, దౌల్తాబాద్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాల విద్యార్థి జాతీయ స్థాయిలో ఎంపిక అయ్యే విధంగా మంచి శిక్షణ ఇచ్చిన కళాశాల పిడి సాయికృష్ణ, పీఈటీలు డాంబు, బసవరాజు, లను అభినందించారు.

## గద్దర్ పై చేసిన వ్యాఖ్యలు బండి వెనక్కి తీసుకోవాలి

రాయపోల్ /దౌల్తాబాద్, జనవరి 28 ప్రజా జ్యోతి:



ప్రజా యుద్ధనౌక గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు అన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన బతుకుల బాగుకోసం ఉద్యమించిన వ్యక్తి గద్దర్ అని, ఆయనను కించపరిచే విధంగా బండి సంజయ్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

నంగునూరు (ప్రజాజ్యోతి ):

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సాయి రమాదేవి అదేశాల సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ. స్వాతి రెడ్డి మంగళవారం ఉదయం కస్తూర్బా పాఠశాల నర్మేట గ్రామంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికి చట్టాల పై అవగాహనా ఉండాలి అని చట్టాలను ఎప్పుడు ఉల్లగించకూడదని తెలియజేసారు. అలాగే అడ పిల్లలకు ఏ సమస్య ఉన్న, ఏ న్యాయపరమైన సందేహాలున్న, 15100 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలనీ తెలిపారు రాజ్యాంగం ప్రకరం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులు ఉన్నాయని వాటిని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. అనంతరం 18 సంవత్సరాలు లోపు ప్రేమించడం మరియు ప్రేమించి పెళ్లి చేస్కోడం తప్పు అని తెలిపారు ఎందుకంటే అప్పటివరకు ఎవరికీ శారీరక మరియు మానసికంగా పరిపక్వత రాదని తెలిపారు. అలాగే పిల్లలకు POCSO బాలల చట్టాల గురించి వివరించారు. పిల్లలు మంచిగా చదువుకొని తమ లక్ష్యాని చేధించాలన్నారు. అలాగే జిల్లా న్యాయసేవాధికారసంస్థ సిద్దిపేట వారు నిర్వహించిన మంచి రాత కాంపిటేషన్ లో గెలిచినా



విద్యార్థులకు సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిద్దిపేట చేతుల మీదగా బహుమతులు అందజేయడం జరిగింది అలాగే అక్కడ ఉన్న పిల్లల హాస్టల్ ను సెక్రటరీ తనిఖీ చేయడం జరిగింది హాస్టల్ లో భోజన నాణ్యత మరియు వంటగది పరిసారాలు నిల్వ ఉన్న ఆహార పదార్థాలని పరిశీలించడం జరిగింది మరియు హాస్టల్ లోని బాత్ రూమ్స్ మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హమీదా బేగం. రూరల్ సిఐ శ్రీనివాస్ రాజగోపాల్ పేట ఎస్ఐ ఆసిఫ్ పనెల్ అడ్వకేట్ ఆత్మ రాములు, మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు న్యాయసేవ సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి గద్దర్ గురించి మాట్లాడే అర్హత లేదు

**- అఖిలపక్షం, ప్రజా సంఘాల నాయకులు**

హుస్నాబాద్, జనవరి 28 (ప్రజా జ్యోతి):

తన ఆటపాటలతో తెలంగాణ ప్రజల స్థితిగతులపై గలమెత్తి తెలంగాణ పౌర సమాజానికి చైతన్యం నింపిన సామాజిక ఉద్యమకారుడు, కవి, గాయకుడు దివంగత ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజాకవి దివంగత గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ అఖిలపక్షం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడిగా తన ఆటపాటలతో ఎందరికో స్ఫూర్తినిచ్చి సమాధి రక్షణలో క్రియాశీలకమైన పాత్ర పోషించి యువతకు ఆదర్శంగా నిలిచిన ప్రజాయుద్ధనౌకగా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సును ఎగతాళి చేస్తూ బిజెపి కార్యకర్తలను హత్య చేసిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎలా ఇస్తారని అవమానకరంగా మాట్లాడం సిగ్గుచేటని బహుజనల మహానుభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గద్దర్ ను హంతకుడిగా చిత్రీకరిస్తూ



పద్మశ్రీ అవార్డు ఇవ్వమని బిజెపి కార్యకర్తలకే ఇస్తామని ఏం చేసు కుంటారో చేసుకోమని మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శన మని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మున్సిపల్ ఫోర్ లీడర్ మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ రవీందర్, వల్లపు రాజు, పున్న లావణ్య సది , సరోజన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య, కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు మేకల వీరన్న యాదవ్, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, కవ్వ లక్ష్మారెడ్డి, పెరుమండ్ల నర్సాగౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, మార్క అనిల్ గౌడ్, గంపల శ్రీనివాస్, మైదం శెట్టి వీరన్న , కోహెడ కొమురయ్య, రమేష్ నాయక్, సంఘ కుమార్, సంపత్, కైల్ నాయక్, నాయిని రజిత, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య భద్రతకై ఋతుప్రేమ కార్యక్రమం జిల్లా పంచాయతీ అధికారి దేవికా దేవి

హుస్నాబాద్, జనవరి 28 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) దేవికా దేవి సందర్శించడం జరిగింది. గ్రామంలోని మహిళల ందరికీ తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త వేరు చేయడం గురించి ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని తెలియజేశారు. ప్లాస్టిక్ గ్లాసెస్,ప్లేట్స్ కి బదులుగా స్టీల్ ప్లేట్స్, గ్లాసెస్ ఉపయోగించాలని తెలియజేశారు. మహిళల ఆరోగ్యానికి పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఋతు ప్రేమ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లాస్టిక్, కెమికల్స్ కలిగిన ప్యాడ్స్ వల్ల మహిళల ఆరోగ్యానికే కాదు, పర్యావరణానికి కూడా ప్రమాదమని వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా రుతుస్రావ సంబంధమైన అలవాట్ల ను మార్చుకోవాలన్నారు. క్లాత్ ప్యాడ్స్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని, మహిళల ఆరోగ్యం, డబ్బు, పర్యావరణ పరిరక్షణకై మెడికల్ గ్రేడ్ సిలికాన్‌తో తయారు చేసిన శానిటరీ కప్‌లను ఉపయోగించాలని తెలియజేస్తూ గ్రామంలోని మహిళలందరికీ అందించారు. ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, హుస్నాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి (డిఎల్పిఓ) వెంకటేశ్వర్లు, హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రమేష్, నంగునూరు మండల



పంచాయతీ ఆఫీసర్ సత్యనారాయణ, హుస్నాబాద్ మండలంలోని మహిళా కార్యదర్శులు, మాధవి, తోటపల్లి గ్రామంలోని మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ భావాలపై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన హర్షనీయం

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 28

శాస్త్రీయ భావాలపై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం శంకరంపేట ఆర్ మండలంలో మోడల్ పాఠశాలలో ఎదు – ఫీస్తా విద్యా ఉత్సవం ఘణంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల శంకరంపేట్ (ఆర్) నందు, పిల్లల్లో విద్యా మరియు కళానైపుణ్యాలను వెలికి తీసే ప్రక్రియలో భాగంగా. విద్యార్థులు తాయారు చేసిన వివిధ ప్రాజెక్టులు, నమూనాలను పాఠశాల ప్రాంగణంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సుమారు 250 నమోనాలను ప్రాజెక్టులను ఎంతో ! ఆసక్తిగా పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నిస్తూ సామర్థ్యాలను పరీక్షించడం జరిగిందన్నారు. విద్యార్థుల సమాధానాలను విని విద్యార్థులను అభినందించమని చెప్పారు. ప్రతి అంశంలో సరికొత్త ఆలోచనతో వారి మేధస్సుకు పదును బెట్టి టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతతో మనకు గుర్తుచేయడం, కొరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు తమ కొత్త ఆలోచనలను ప్రదర్శించేందుకు, ఒకరినొకరు నేర్చుకునేందుకు ఈ ప్రాజెక్టు వేదిక అవుతుందని, అసలైన ఆలోచనాపరులను తెలుసుకునే అవకాశం



ఉందన్నారు.ఉపాధ్యా యుల సమన్వయం విద్యార్థుల ఆసక్తిని చూసి ప్రశంశించడం జరిగిందన్నారు.ఆనంతరం పబ్లిక్ పరిక్షలను వ్రాయభోమే 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు తగు సూచనలను ఇస్తూ పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కలెక్టర్ బోధన చేసారు.పట్టుదలను పెంచుకోవాలని ఓటమికి క్రుంగి పోరాదని ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలన్నారు.ఈ కార్య క్రమానికి ప్రిన్సిపల్ వాణి కుమారి ఏపీపీసీ చేరెకిన్ (శ్రీమతి ప్రవంతి మాజీ సర్పంచులు రాజ్ రెడ్డి , శ్రీ మాన్ రెడ్డి . తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారమే చైర్మన్ భర్త పై దాడి

**– ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

బి ఆర్ ఎస్ శ్రేణులు పథకం ప్రకారమే మార్కెట్ చైర్మన్ రజిత భర్త మల్లేష్ పై దాడి చేయించారని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సాయంత్రం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నిన్న మార్కెట్ యార్డులో వేరుశనగ రైతులతో కలిసి గిట్టుబాటు ధర కల్పించడం లేదంటూ రైతులకు ఉసిగొల్పి దాడులు టిఆర్ఎస్ నాయకులు చేయించారని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి రైతుల సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. దాడులు చేసిన వారిపై చట్టరీత్యాచార్యులు చేపడతామని ఆయన వ్యాఖ్యానించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, మార్కెట్ చైర్మన్ రజిత అంతటి మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

# వేరుశనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**– బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ**

నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



భారతీయ జనతా పార్టీ అచ్చంపేట ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ని మంగళవారం సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. నిన్న వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సంఘటన దురదృష్టకర రమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. మంగ్యా నాయక్ , బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీలు అన్నారు. వారు మాట్లాడుతూ రేయింబవళ్లు కష్టపడి రైతులు పండించిన వేరుశెనగ పంటకు కనీస గిట్టుబాటు ధర క్వింటాలుకు 8000 అందించాలని వారు డిమాండ్ చేశారు. రాత్రి అనక పగలనకా శ్రమచేసి పంటలు పండించడం ఒక ఎత్తు అయితే మార్కెట్లోకి తెచ్చిన ధాన్యాన్ని ఓప్రక్క కాపాడుకుంటూ వ్యాపారస్తులతో ధరను సాధించడం మరో ఎత్తయిందని వారు తెలిపారు. రేటు విషయంలో రైతులను దగా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ పరిస్థితి ప్రతి సంవత్సరము రైతులు ధరలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పంట నాణ్యతను తీసే విషయంలో నిర్లక్ష్యం చేయడం వల్ల రేటు తక్కువగా వేస్తున్నారని దీనితో రైతులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. మార్కెట్ కు వచ్చిన రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నిన్న మార్కెట్ చైర్మన్ భర్తపై మరియు మార్కెట్ కార్యదర్శిపై జరిగిన భౌతిక దాడి సరైనది కాదని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలపాలి కానీ భౌతిక దాడులు సరైనవి కావని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కుందేళ్ల సైదులు యాదవ్ , సీతరాల శివచంద్ర గౌడ్ , బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు జానకి , బీజేపీ నాయకులు అమర్ , శరత్ బయ్యా రాజు లు పాల్గొన్నారు.

# కలుగీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



హుస్నాబాద్, జనవరి 28 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో కల్లుగీత వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారి గాయపడి హుస్నాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొమ్మగాని మహేష్ గౌడ్ ను హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం చైర్మన్ మార్క అనిల్ గౌడ్ ప్రమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మగాని మహేష్ గౌడ్ కు భార్య ఒక కుమారుడు ఉన్నారని వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియో త్వరగా ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అనగోని రమేష్ గౌడ్, గౌడ సంఘం యువ నాయకులు పంజాల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకులు




హుస్నాబాద్, జనవరి 28 (ప్రజా జ్యోతి):

సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ను మంగళవారం హుస్నాబాద్ మైనార్టీకి చెందిన బీసీ డిక్లరేషన్ డైరెక్టర్ ఎండి హసన్, జామా మజీద్ జాయింట్ సెక్రెటరీ ఎండి సాజిద్, కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు,ఎండి అయూబ్ మైనార్టీ నాయకులు ఎండి సాదుల్లా లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సిద్దిపేట ప్రజాజ్యోతి :



సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు నరసింహా కు ఇటీవల ఆపరేషన్ జరిగింది. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 60 వేలు మంజూరయ్యాయి. హరీశ్ రావు ఆదేశాల మేరకు మంగళవారం నాగుల ప్రశాంత్ గౌడ్ ఆయనకు సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందించారు. కార్యక్రమంలో అర్బన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, తాజా మాజీ వార్డు మెంబర్ గుండబోయిన కనకరాజు, ఆకుల శ్రీకాంత్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి సౌండ్ సిస్టం అందజేత



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండలంలోని బొద్మట్ పల్లి గ్రామంలో నూతంగా నిర్మించిన గొల్లకుర్మల ఆరాధ్యదైవమైన బీరప్పస్వామి దేవాలయానికి రాయికోడ్ గ్రామానికి చెందిన దుండి రాజ్ గణపతి ట్రేడర్ యజమాని ఎం. రవిందర్ సౌండ్ సిస్టం ను గురువారం అందజేశారు. ఎంప్లిఫైర్, రెండు మైకులు, మౌత్పీసు విరాళంగా అందించారు. దేవాలయా భివృద్ధికి తనవంతుగా సౌండ్ సిస్టం అందజేసిన రవిందర్ కు గొల్లకుర్మ సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరు దేవాలయ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఇందులో కుర్మ సంఘం అధ్యక్షులు కంకర భరత్ భూషణ్ నాయకులు ముద్దాపురం రవిందర్ , కుర్మ సంఘ సభ్యులు కంకర బీరప్ప,కంకర క్రిష్ణ,కంకర చెన్నయ్య, కంకం మల్లేశం,కంకర రాజు, కంకర శ్రీనివాస్, కంకర లింగం తదితరులు పాల్గొన్నారు.

## శంకరంపేట పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**– ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన**





**మెదక్, జనవరి 28,**

మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల జరిగాయని డాక్టర్ సాయి సింధూ ను కలెక్టర్ అడగగా 02 ఇప్పటి దాకా పూర్తి చేశామని వివరించారు, అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరం చాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన బిఆర్ఎస్ నాయకులు

**కల్వకుర్తి,జనవరి 28 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాలగ్రామంలో పల్లగుట్ట జాతర సందర్భంగా సుల్తానీ వలి దర్గా షరీఫ్ లో మార్చాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి సుల్తాని వలి షరీఫ్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు షకీల్ ను అభినందించారు ఇలాగే ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, ఎంపిటిసి కడల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, వర్స్ రాములు, యువజన నాయకులు జగన్మోహన్ రెడ్డి, నరేష్ గౌడ్, నిజాముద్దీన్, తాండ్ర తిరుపతి, మల్లారెడ్డి, గొడుగు తిరుపతయ్య, గౌసుద్దీన్, మార్చల శ్రీనివాసులు, పల్ల శ్రీకాంత్ గౌడ్, లాల్ కోట నరేష్, లాల్కోట శేఖర్, అల్లుడు కృష్ణ, యువకులుగ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రమణీయం.. రథోత్సవం... వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**– కిక్కిరిసిన జాతర ప్రాంగణం**

**– మార్మోగిన అంజనేయ నామస్మరణ**

**కల్వకుర్తి, జనవరి 28 ( ప్రజా జ్యోతి ) :**

రమణీయం శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి రథోత్సవం. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పబ్బతి అంజనేయస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఏటా రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, చైర్మన్ సత్యనారాయణ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని మంగళవారం తెల్లవారుజామున స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక పుష్పాలంకరణతో చేసిన రథోత్సవాన్ని ఎమ్మెల్యే, వేలాది భక్తులు జనసం దోహం మధ్య రథచక్రాలు ముందుకు కదిలాయి. ఆంజనేయ స్వామి నామస్మరంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తి పరవశంతో జాతర సందడిగా మారింది. రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించి రథాన్ని తిరిగి యథాస్థానం వరకు తీసుకొచ్చారు, వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది తినుబం డారాలు, గాజులు, చెరుకు గడల దుకాణాలు కిటకిటలాడాయి. అంతకు ముందు ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో సంతో షంగా, లాభసాటిగా సాగు చేయాలని స్వామి వారిని వేడు కున్నట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. ఆంజనేయ స్వామి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన తేరుకు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఊరేగింపు కనుల పండువగా సాగిందని, భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారన్నారు. రథోత్సవం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి ఐ నాగార్జున ఆధ్వర్యంలో ఎస్సై వీరబాబు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జయపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి,పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచులు తలసాని అనిల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, నాయకులువీరస్వామి,తిరుపతయ్య, రమేష్ నాయక్, అయ్యుబ్ పాషా, హరికృష్ణ,అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

**– టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**– రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా భరోసా**

**కల్వకుర్తి, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య మహేష్ నాగమ్మ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం తోటపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటానని వారి కుటుంబాలకు భరోసానిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వెంకటాపూర్ గ్రామానికి చెందిన మృతుడు మాయని నాగరాజు, బాబు కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని వారి కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి గారు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు బాలరాజు, సీనియర్ అనిల్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను, ఇస్తారి, శివ, రవి, అనిల్ కుమార్, సంతోష్ కుమార్, కిరణ్, శంకర్ నాయక్, పరమేష్, సంతోష్, సురేష్, నాయక్ శంకర్, మల్లేష్, మహేందర్, శేఖర్, తదితరులు.



# విద్యార్థులు మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి

**- నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్**

**నాగర్ కర్నూల్, జనవరి 28 ప్రజాజ్యోతి**

విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలని నాగర్ కర్నూలు సీఐ కనకయ్య గౌడ్ అన్నారు.మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభమైన ఖేలో భారత్ క్రీడోత్సవాలకు సీఐ కనకయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కబడ్డీ,కోకో క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు కాకుండా మంచి మార్గంలో ప్రయాణించి మీరు బాగుంటే మీ కుటుంబం కూడా బాగుంటుందని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివశంకర్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బంగారుబాబు,ఖేల్ కన్వీనర్ రమేష్,సోషల్ మీడియా కన్వీనర్




ప్రసాద్,సంయుక్త కార్యదర్శి శివ,మల్లేష్ యాదవ్,వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి జనవరి 28(ప్రజా జ్యోతి):**

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం పథకాలను నిష్పక్షపాతంగా చేయబడతానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బంట్వారంలోని సుధాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 71 మంది లబ్ధిదారులకు 71,08,236 రూపాయల విలువ గల చెక్కులను స్పీకర్ పంపిణీ చేశారు. స్పీకర్ పర్యటనలో భాగంగా బంట్వారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 40 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు, రొంపల్లి 30 లక్షలు, తురుమామిడి 40 లక్షలతో చేపట్టే సిసి రోడ్లకు శంకుస్థాపన, ఎన్ఈఆర్జీఎస్ మరియు డిఎంఎఫ్టీ 35 లక్షల నిధులతో బోప్పారం సిసి రోడ్డు పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా సల్ బత్తాపూర్ లో 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు కు స్పీకర్ ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో స్పీకర్ మాట్లాడుతూ... పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని శాసనసభ సభాపతి హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధితో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు స్పీకర్ తెలిపారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడం నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు



ఇంటి నిర్మాణం చేపట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. సాగు యోగ్యంలో ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా కింద రెండు దఫాలుగా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని, అభివృద్ధి దిశగా అందరము కలిసి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. బంట్వారం ప్రాంతంలో కూడా ప్రైవేట్ పరిశ్రమలు నెల కొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమాల్లో పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితో బషీరాబాద్ మండలానికి 250 కోట్లు మంజూరు హర్షణీయం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి**
**- సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**

**బషీరాబాద్ జనవరి 28 ప్రజాజ్యోతి**

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కృషితో బషీరాబాద్ మండలానికి సుమారుగా 250 కోట్లు అభివృద్ధి పనులకు నిధులు రావడం జరిగింది ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో బీటీ రోడ్లు గ్రామాల్లో పలు అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతోనే సుమారుగా 250 కోట్లు నిధులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న కర్ణాటక సరిహద్దు ఉన్న ప్రాంతాలకు కూడా రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. తాండూర్ ప్రాంతానికి కొన్ని మధ్య మార్గంలో కూడా బీటీ రోడ్లు మంజూరు కావడంతో ఆ ప్రాంత ప్రజల కూడా సంతోష వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. లక్ష్మీనారాయణపూర్ నుంచి మైల్వార్ వరకు 150 కోట్లతో ఫోర్ లైన్స్ రోడ్ నిధులు మంజూరు అయ్యాయని, జీవన్గి టు జెట్టూర్, బీటీ రోడ్డు 3 కోట్లు, దామర్ చెడ్ టు కొత్లాపూర్ మైల్వార్ టు మాసా న్ పల్లి, మంతన్ గౌడ్ ,సుమారు 10 కోట్లు బిటి రోడ్, బషీరాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ 10 కోట్లు, జీవన్గి టు మంతట్టి మూడు కోట్ల 75 లక్షలు బీటీ రోడ్డు, జీవన్గి టు కరణ్ కోట్ డబుల్ రోడ్డు



30 కోట్లు, తండాలలో కూడా బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులన్నీ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇన్ని నిధులు ఒక్క సంవత్సరంలో రావడం అంటే ఆ ఘనత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి దక్కిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు బషీరాబాద్ మండల తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు.

# ఎంపీడీఓ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**ప్రజా జ్యోతి నర్వ మండలం,జనవరి - 28**

నారాయణపేట జిల్లా ఉత్తమ ఎంపిడిఓ పురస్కారాన్ని అందుకున్న నర్వ ఎంపిడిఒ టి శ్రీనివాసులు ను బుధవారం పిఏసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్,బిఆర్ఎస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు వి మహేశ్వర్ రెడ్డి, మండల నాయకులు దండు అయ్యప్ప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మునుముందు నర్వ మండలానికి ఎన్నో సేవలను అందించి ఉద్యోగ జీవితంలో ఎంతో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమం లో డాక్టర్ శంకర్, శ్రీకాంత్, గోపి, అయ్యన్న, కృష్ణయ్య, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ





**నాగర్ కర్నూల్, జనవరి 28 ప్రజాజ్యోతి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములకు సహకారపు శివాలయంలో మంగళ వారం అన్నదాన ప్రసాద పంపిణి చేశారు. దీక్ష స్వీకరించిన శివ స్వాములకు, గురు స్వాములకు శివరాత్రి వరకు ఆకారపు వంశీయుల వారిచే ప్రతిరోజు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణను పోస్ట్ ఆఫీస్ ముందు గల శివాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆకారపు విశ్వనాథం, ఆకారపు శంకరయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. 200 మంది శివ స్వాములు ప్రత్యేక శిబిరంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ప్రత్యేకంగా ముడితో కూడిన వంటకాలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకారపు శ్రీనాథ్, ఓంకార్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే

### 15 లక్షల నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి



బషీరాబాద్ జనవరి 28 ప్రజాజ్యోతి

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో మంగళవారం రోజు 15 లక్షల నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభించడంజరిగింది. ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ పదిహేను లక్షల నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభించాము గ్రామానికి కావలసిన నిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఇంకా నిధులు తీసుకోవచ్చు గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, దేశ్ముఖ్ సంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింలు, సొసైటీ డైరెక్టర్ గోపాల్, బసప్ప, లక్ష్మయ్య, అంజిలప్ప, నాగప్ప,చందర్,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా తో రైతుల కళ్ళలో ఆనందం



తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెన్గేష్ పూర్ గ్రామానికి చెందిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం నిధులు జమ కవడంతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివెరిసింది. జనవరి 26న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులకు చెప్పిన విధంగానే ప్రభుత్వం ద్వారా రైతు భరోసా పెట్టుబడి సాయం అందడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా భూమి లేని రైతులకు సైతం ఏడాదికి రూ 12,000 చొప్పున సహాయం అందిస్తామన్న విధంగానే నెలకు రూ 1000 చొప్పున డబ్బులు జమ అయినట్లు రైతులు చెప్పారు. ఇన్నాళ్లపాటు రైతులు ఎదురుచూసిన రైతు భరోసా సహాయం రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ నెల 31లోపు త్రైమాసిక వాహనాల పన్ను చెల్లించాలి

### – జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 28(ప్రజా జ్యోతి):

జిల్లాలోని వాహనదారులు జనవరి 31 లోపు త్రైమాసిక వాహన పన్ను చెల్లించాలని వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. జిల్లాలో సుమారుగా 5000 పైగా వాహనాల యొక్క పన్ను బకాయిలు దాదాపు 2 కోట్ల రూపాయలు ట్రాక్టర్స్, ట్రావెల్స్ , హార్వెస్టర్స్ భారీ వాహనాలు, మధ్య , చిన్న వాహనాలు, బోర్ బండ్ల వాహనాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వాహనాలు, స్కూల్ బస్సెస్, సీసీ బస్స్ టక్టర్ ట్రావెల్స్ పన్ను చెల్లింపు బకాయిలు ఉన్నాయని అన్నారు. వాహనదారులు తమ రవాణా వాహనాల యొక్క త్రైమాసిక పన్నును ఈ నెల జనవరి. 31.2025 లోపు మీసేవలో గానీ ఆన్లైన్లో గానీ చెల్లించాలని సూచించారు. గడువులోపు చెల్లించని వాహనాలకు అపరాధ రుసుము 200 శాతం చెల్లించ వలసి వస్తుందని సకాలంలో పన్ను చెల్లించి అపరాధ రుసుము తగ్గించు కోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహన దారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని తద్వారా వాహనానికి సంబంధించిన సమాచారం లైసెన్స్ రెన్యువల్ పిట్నెస్ రెన్యువల్, టాక్స్ పేమెంట్స్, మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ అలర్ట్ గా పొందవచ్చని తెలిపారు. ఇతర సమాచారం కొరకు ఫోన్ నెంబర్ 9848528441ను సంప్రదించాలని సూచించారు.



## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

కొడంగల్ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్:

కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నుంచి యూపీఎస్ అమలు చేయనున్న సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని యూపీఎస్కి కాకుండా సీపీఎస్ని రద్దు చేసి నేరుగా పాత పెన్షన్ విధానంలోకి మార్చాలని కోరుతూ మంగళవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (సీపీఎస్ఈయూ) అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం సిపిఎస్ ని రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (సీపీఎస్ఈయూ) మండల కమిటీ అధ్వర్యంలో పత్రాల దహనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (సీపీఎస్ఈయూ) మండల అధ్యక్షుడు ఆవుల వేణు, మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ దినేష్ సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, చత్తీస్ఘడ్, జార?ండ్, హిమాచల్ప్రదేశ్లలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారన్నారు. తెలంగాణలో కూడా ప్రజా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి. అశోక్. నాగప్ప. రాజయ్య. రాజు. రమేష్. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి విద్యార్థులకు సైకిల్ పంపిణీ సిడిపిఓ ప్రవీణ







మోమిన్పేట్ జనవరి 28 ప్రజా జ్యోతి

పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని మోమిన్పేట్ సిడిపిఓ ప్రవీణ అన్నారు మంగళవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో విద్యార్థులకు సైకిల్ సిడిపిఓ ప్రవీణ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో బాగా చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను పెద్దగా విని మంచి మార్కులు తెచ్చుకొని ప్రావీణులు కావాలని అన్నారు క్రమశిక్షణతో మెలిగి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు అంగన్వాడి సెంటర్లను తనిఖీ అంగన్వాడి స్కూల్లో చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించాలి బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ప్రతి రోజు పౌష్టికారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్లో వంట పరిసరాలను పరిశీలించారు అంగన్వాడి పిల్లలతో పాటలు పాడించి పిల్లలను ఎంతో సంతోషపరిచింది పిల్లలపై చాలా శ్రద్ధ తీసుకోవాలని చెప్పడం జరిగింది అంగన్వాడిలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు గర్భిణీ స్త్రీలకు మంచి పోషకహారాన్ని సమయానికి అందించాలని ఆమె సీరియస్ గా చెప్పడం జరిగింది పిల్లలపై గర్భిణీ స్త్రీలపై ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అంగన్వాడి టీచర్ కు హాయ్ అమ్మలకు చెప్పడం జరిగింది ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి సుమలత శకుంతల అంగన్వాడి టీచర్ మంగమ్మ రాములమ్మ హాయ్ అమ్మలు లక్ష్మి అను సుజా గర్భిణీ స్త్రీలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలి.

**- పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపురం రాఘవేందర్ గౌడ్**

**కుల్కచర్ల మండలం జనవరి 28 ప్రజా జ్యోతి**

మండల గ్రామపంచాయతీలలో పూర్తిగా ఇల్లు లేని పేదలకు తక్షణం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపురం రాఘవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపురం గ్రామంలో ఎరుకలి రాములు,ఎరుకలు చంద్రయ్య అన్నదమ్ములు నివసిస్తున్న ఇల్లు కూలిపోవడంతో నిరా శ్రయులు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కూలి పోయే సమయంలో కుటుంబ సభ్యులులేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. బాధిత కుటుంబం రోజువారి మరియు వలస కూలీలుగా పనిచేస్తూ ఉంటారని గ్రామంలో ఉన్న ఆధారం వారి ఇల్లు మాత్రమేనని అది కోల్పోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. పేదల



పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులను ఆదుకొని డబల్ బెడ్ రూమ్ కట్టించే విధంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్పు అధైర్య పడకుండా ఉండాలని అండగా పిఎన్పిఎస్ ఉంటుందని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎన్పిఎస్ సభ్యులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని మరియు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్

**- చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- మరియు రూ 46,000 , ల సీఎం సహాయనిధి నుండి (సీఎంర్ఫ్ ) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .127 డివిజన్ ఇందిర గాంధీ నగర్ , బాచుపల్లి సాయి నగర్ చెందిన వాసులు జన శిరోమణి 60,000రూ, ఉమ 47,500 రూ CMRF-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు మరియు 127 డివిజన్ ఇందిర గాంధీ నగర్ మమత రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. అనంతరం



హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెరికె శివ, తైలం శ్రీనివాస్, న్. ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, శమీర్ పేట్ ప్రకాష్ రావు, ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్, అది రెడ్డి, లక్ష్మి రెడ్డి, మాధవి రాణి, నీల గుప్తా, చిన్నమ్మ, జానకి, ధనలక్ష్మి, కోమల, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ లో సీఎం రేవంత్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపాఠలకు క్షీరాభిషేకం

**తొగుట జనవరి 28 (ప్రజా జ్యోతి):**

సీఎం రేవంత్ రెడ్డి. ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తుక్కాపూర్ గ్రామస్తులు. తొగుట. తుక్కాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహలక్ష్మి ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినందుకుగాను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకి మరియు తుక్కాపూర్ గ్రామ మల్లన్నసాగర్ ముంపు గ్రామం కావున తుక్కాపూర్ గ్రామస్తులను ఆదుకోవాలని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి 237 ఇండ్లు సాంక్షన్ చేయించి తుక్కాపూర్ గ్రామాని ఎన్నో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి తుక్కాపూర్ అభివృద్ధికి దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కితుక్కాపూర్ గ్రామస్తుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ తుక్కాపూర్ గ్రామపంచాయతీ వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి. బుస నిరంజన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య ఎస్సీసెల్ మండల ప్రెసిడెంట్ లింగాల కృష్ణ ఊళ్లేంగల సాయి తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బర్రింకల స్వామి ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ చిక్కుడు భాస్కర్ చిక్కుడు గోపాల్ నాయకులు మధుసూదన్ రెడ్డి. చిక్కుడు స్వామి. కర్ణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్ మండల రైతులకు ముఖ్య సూచన. విస్తరణ అధికారిని సంతోష.

**కల్హే ర్. 28.జనవరి ప్రజా జ్యోతి..**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రానికి చెందిన ప్రతి రైతు జనవరి 25 వరకు నూతనంగా చేయించుకున్న పట్టా పాస్ బుక్ కలిగిన వారు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారిణి సంతోష రైతులకు సూచించారు. కల్హేర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా పథకం దరఖాస్తులు స్వీకరించారు. ఎవరైనా మిగిలిన వారు ఉంటే కొత్తగా పట్టా పాస్బుక్ పొందిన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులు జతపరచాలని తెలిపారు.



## చట్టబద్ధంగా వర్గీకరణ అంశం తేల్చాలి

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు**

**పబ్బం గడుపుకోవడం కోసమే బిజెపి కొత్త డ్రామాలు**



**యాచారం, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

చట్టబద్ధంగా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తేల్చాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు రాజ్యాంగ హక్కుల పై సోమాజిగూడ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశం లో గుండాలు, మాల మహానాడు మండల అధ్యక్షులు మండల గోపాల్, దన్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండాలు మాట్లా డారు. బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు పెట్టి దళితుల ఓట్లు దండుకు నేందుకే ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని, వర్గీకరణ అంశం పబ్బం గడుపుకోవడం కోసమే బిజెపి కొత్తగా డ్రామాలు వేస్తుందని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా, వర్గీకరణ అంశాన్ని తేల్చాలని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగు తుందని అన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

**- రూ. 71,990లు, 9 మొబైల్ ఫోన్లు స్వాదీనం**

**యాచారం, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

రహస్యంగా పేకాట ఆడుతున్న పేకాట స్థావరం పై ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసు కున్నారు. సిఐ నరసింహా రావు తెలిపిన వివరాల ప్రకారం ఠాణా పరిధిలోని కిషన్ పల్లి గ్రామ శివారులో మంగళవారం తొమ్మిది మంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారు. పేకాట ఆడుతు న్నారన్న విశ్వసనీయ పక్కా సమాచారంతో వెంటనే స్థావరం పై పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తమై వారిని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా వారి వద్ద నుంచి రూ.71,990లతోపాటు 09 మొబైల్ ఫోన్ లు స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం మహోత్సవానికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆహ్వానించిన ఆలయ కమిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, రాజు, వేణు, కళ్యాణ్ మరియు టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్

# జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు







**కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి**

**వినతి పత్రాలు అందించిన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్**

**కూకట్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని శాసనసభ్యులకు, రాజకీయ పార్టీల నేతలకు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ కొందరు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలిస్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను, అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు : గాంధీ**

సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది లేదని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. జర్నలిస్టు సంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై, తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మంచి పరిణామం: మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం శుభ పరిణామమని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. సమాజంలో జర్నలిజం విలువలు దిగజార్చ కుండా ఉండేందుకు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్సిపల్ అధికారులతో జర్నలిస్టులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టులను బద్నాం చేస్తూ డబ్బులు వసూలు చేసే వారు ఎవరైనా సరే వదిలి పెట్టొద్దని చెప్పారు.

**అన్ని విధాలుగా సహకరిస్తా: బండి రమేష్**

కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ అన్ని విధాలుగా సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. సామాన్యులను జర్నలిస్టుల పేరుతో ఎవరు ఇబ్బందులు పెట్టినా కూడా సరి అయింది కాదన్నారు. ఇప్పటినుంచైనా ఈ అంశంపై అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్ కుమార్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు, నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# షాబ్ - ఇ - మిరాజ్ రాత్రి అంటే ఏమిటి.? ప్రాముఖ్యత పై విశ్లేషణ.!

**ప్రతి 100 సంవత్సరాలకు ఒకసారి. రజ్జబ్ 27. సోమవారం. ఇషా. అరుదైన సంఘటన.**

**కల్హే ర్.28. జనవరి ప్రజా జ్యోతి...** ఈ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హే ర్ మండల కేంద్రంలో రాత్రి షబే మేరాజ్ నిర్వహించడం జరిగింది. ఈ విశిష్ట కార్యక్రమానికి జామే మస్జిద్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ లతీఫ్. సుభహానవతాల యొక్క సందేశాన్ని వినిపిస్తూ

ముస్లిం లకు , మక్కా మరియు మదీనా యొక్క ప్రాముఖ్యత గురించి మాకు చెప్పబడింది, మేము ఈ రెండు పవిత్ర స్థలాలకు దగ్గరగా ఉన్న అనుభూతిని అనుభవిస్తాము. అయినప్పటికీ మస్జిద్ అల్-అక్సా యొక్క పవిత్రత ఎల్లప్పుడూ ముఖ్యమైన ప్రస్తావనను పొందదు - అందుకే రజబ్ 27వ తేదీని గుర్తుంచుకోవలసిన తేదీ! ఎందుకంటే 100 సంవత్సరాలకు ఒకసారి రజ్జబ్ 27. సోమవారం. ఇషా. మొహమ్మద్ ప్రవక్త గారికి పిలుపు వచ్చిన రోజు.

ఈ తేదీ మానవ చరిత్రలో ఏ విధమైన సారూప్యత లేని ప్రయాణాన్ని సూచిస్తుంది మరియు మానవ గ్రహణశక్తికి మించిన అల్లా శక్తిని చిత్రీకరిస్తుంది.

మీ జకాత్‌ను లెక్కించండి

షబ్ - ఇ - మిరాజ్ అంటే ఏమిటి ?

షాబ్ - ఇ - మిరాజ్ , అల్-ఇస్రా వాల్-మిరాజ్ మరియు ది నైట్ ఆఫ్ మిరాజ్ అని కూడా పిలుస్తారు . ప్రవక్త ముహమ్మద్ కి అల్లాహ్ ప్రసాదించిన అత్యంత అద్భుత అనుభవాలలో ఒకదాన్ని చిత్రించడానికి ఈ పదాలు ఉపయోగించబడ్డాయి. ప్రవక్త తీవ్రమైన కష్టాలు మరియు బాధలను ఎదుర్కొంటున్న సమయంలో ఈ అద్భుతమైన ప్రయాణం జరిగింది. అతని జీవితంలో అత్యంత ప్రియమైన ఇద్దరు వ్యక్తుల పాస్‌తో అతని భావోద్వేగాలు పరీక్షించబడ్డాయి.

దేవదూత జిబ్రయీల్ (అస ) ప్రవక్త (స)ని నిద్రలేపి, బురాక్ అనే తెల్లగుర్రం వద్దకు తీసుకెళ్లి మస్జిద్ అల్-అక్సాకు తన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు ఇదంతా ప్రారంభమైంది . అల్-ఇస్రా వాల్-



మిరాజ్ సమయంలో, జిబ్రాయిల్ (అ.స) బురాఖ్‌ను ఆపి, అల్లాహ్ (స్వత్) తన భక్తులకు తన అనుగ్రహాలను ప్రసాదించిన ప్రదేశాలను సందర్శించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి అనేక ప్రదేశాలలో ప్రార్థన చేయమని మా ప్రియమైన ప్రవక్త కి చెప్పారు. ప్రజలు. అల్లా మూసాతో మాట్లాడిన చెట్టు దగ్గర ప్రార్థన చేయడం నుండి, సినాయ్ పర్వతంపై ప్రార్థన చేయడం ద్వారా, అల్లాహ్ తోరా యొక్క ద్యోతకం, మూసా (అ.స) సమాధి మరియు ఈసా (అస) జన్మించిన బెత్లెహెమ్‌లో ప్రార్థన చేయడం ద్వారా. చివరకు మస్జిద్ అల్-అక్సాకు చేరుకున్నప్పుడు, ప్రవక్త (స) ఆదామ్ కాలం నుండి ఈసా కాలం వరకు అల్లాహ్ పంపిన ప్రతి ప్రవక్త యొక్క ఆత్మను అతని వెనుక ప్రార్థన చేయడానికి తీసుకురాబడిందని, తద్వారా వారు తెలుసుకుంటారు. శ్రేష్ఠత, ప్రవక్త ముహమ్మద్

ప్రతి ముస్లిం అర్హత ఉన్నవారు జకాత్ చెల్లించండి మిరాజ్ రాత్రి రెండవ భాగం

మిరాజ్ రాత్రి రెండవ భాగంలో, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జిబ్రయీల్ (అ.స)తో కలిసి స్వర్గానికి చేరుకున్నారు. ఆరోహణ సమయంలో, అతను ఏడు ఆకాశాలలో ఎనిమిది మంది ప్రవక్తలను కలుసుకున్నాడు. ప్రతి ప్రవక్త ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం "ఓ పవిత్ర ప్రవక్త మరియు ధర్మబద్ధమైన సోదరా, స్వాగతం!" %I%బుఖారీ%R

%అతను చివరకు స్వర్గంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నప్పుడు, అతను అల్లాహ్ యొక్క దైవిక సన్నిధికి, ఒంటరిగా సిద్రాతుల్ ముంతహా (ఎవరూ దాటలేని సరిహద్దు) వద్ద తీసుకురాబడ్డాడు - ఇక్కడే అల్లా ఈ ఉమ్మాకు తప్పనిసరి సలాహ్ బహుమతిని ఇచ్చాడు.

అల్-ఇస్రా వాల్-మిరాజ్ యొక్క పాఠాలను ప్రతిబింబిస్తుంది

షబ్ - ఇ - మిరాజ్ పాఠాలను ప్రతిబింబించడం ద్వారా మరియు మన ఆరాధనలను మరియు సత్కార్యాలను పెంచుకోవడం ద్వారా మనం ఈ రాత్రిని స్మరించుకోవాలి. దాతృత్వం మరియు అవసరమైన వారికి అందించడం అనేది మంచి ముస్లింగా ఉండటానికి ప్రాథమిక విలువ, అందుకే ముస్లింలుగా మనం సహాయం చేయడానికి మనం చేయగలిగినది చేయాలి.

మనలో చాలా మంది రంజాన్ కోసం వేచి ఉంటారు , కానీ మీరు రజబ్ - అల్లాహ్ మాసంలో ఇస్తే మీరు పొందే ప్రతిఫలం గురించి ఎప్పుడైనా ఆలోచించారా.

ప్రాణాలను రక్షించండి

ప్రవక్త (స) ఇలా అన్నారు, 'రజబ్ అల్లాహ్ యొక్క నెల, షాబాన్ నా నెల మరియు రంజాన్ నా ఉమ్మత్ నెల'. అన్ని సవివరముగా తెలపడం జరిగింది ప్రపంచంలోని ఆడా మగా. తెలుపు నలుపు. చిన్న పెద్ద అందరూ దేవుని వద్ద సమానులేనని శాంతి సౌభాగ్యం సహోదర భావంతో అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన ప్రసంగంలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జామే మజీద్ కమిటీ సదర్ మొహమ్మద్ హుద్బుద్దీన్. నాయబ్ సదర్ ఫహీమ్.... న్యాయ సలహా కోశాధికారి. మిర్జా అజీజ్ బేగ్. ప్రముఖ. కిరాత్ విద్వాన్సుడు సయ్యద్ షరీన్ మా మొదలగు వక్తలు ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర అభినందనీయం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

గత ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం

నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి

మెరుగైన పిఆర్సి ఇచ్చిన ఘనత కేసీఆర్ దే

శాసన మండలి సభ్యులు సేరి సుభాష్ రెడ్డి

ప్రజల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో

టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్

మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి

టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్












**మెదక్ (ప్రజాజ్యోతి )** ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మరియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఎంతో మనోవేదనకు గురవుతున్నారని వారి పట్ల కనికరంతో ప్రభుత్వం వ్యవహరించాలని, ఉద్యోగుల వయోపరిమితి పెంపు అని ఊహాగానాలు వస్తున్న తరుణంలో పెంపు ఆలోచన ఉన్నట్లయితే తక్షణమే విరమించుకోవాలని, పాత పెన్షన్ విధానం అమలు కోసం, ఆదాయపు పన్ను పరిమితి పెంపు కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో గళం విప్పి నా వంతు ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఉద్యోగుల చేయుతతోనే జిల్లా అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందని జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతం రాష్ట్రంలోనే మెదక్ జిల్లా అగ్రా స్థానంలో నిలిచిందని అన్నారు, ఉద్యోగులు ఎవరి ఒత్తిడికి తలవగ్గని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలవుతున్నాయని అందుకు కారణమైన ఉద్యోగులను అభినందించారు. మునుముందు కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించుకుంటూ జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు, నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో టీఎన్జీవో కీలక పాత్ర పోషించిందని గత ప్రభుత్వంలో ఉద్యోగులకు అన్ని రకాల న్యాయం జరిగిందని, సచివాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో స్వయంగా కెసిఆర్ గారి టీఎన్జీవో సంఘాన్ని కీర్తించిన సంఘటన గుర్తు చేశారు. శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి అందజేసి ముఖ్యమంత్రి ఉద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. అంతకుముందు టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే కాకుండా ప్రజల ఆశయాల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో అన్నారు. జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఉద్యోగుల,నిరుద్యోగుల, విద్యార్థుల మరియు ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాకు సంబంధించి స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చాలని, నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయాన్ని ఈ ఎన్ సీ ఇరిగేషన్ గజ్వేల్ యూనిట్ నుండి సి ఈ ఇరిగేషన్ సంగారెడ్డి యూనిట్కు అదేవిధంగా గత సంవత్సరం జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు తరలి వెళ్లిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కు తేవాలని ప్రధాన మూడు తీర్మానాలు రాష్ట్రానికి సంబంధించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, 317 జీవో ప్రకారం సుదూర ప్రాంతానికి బదిలీ అయిన ఉద్యోగులను న్యాయం చేకూర్చాలని, పెండింగ్ బిల్లులు, కరువు భత్యం ఇతర బకాయిలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల జీతభత్యాలు వెంటనే చెల్లించాలని, ఆదాయపు పన్ను పరిమితి 10 లక్షలకు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఏడు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, పూర్వపు మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నూతన మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫణి రాజ్, ఫజలుద్దీన్, ఎం కె టి అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు, పోతురాజు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు మరియా, సతీష్, సలావుద్దీన్, మెదక్ నర్సాపూర్ రామయంపేట్ తూప్రాన్ అల్లాదుర్ ఏడుపాయల వనదుర్గ మరియు చేగుంట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు రామా గౌడ్, శేషాచారి, ప్రభాకర్, శంకర్ గౌడ్, ధర్మాచందర్, సూర్య శ్రీనివాస్, రాకేష్, నిఖిల్ శ్రీనివాస్, ప్రశాంత్, విజయ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి శేఖర్, వెటర్నరీ ఫోరం కార్యదర్శి లింగమూర్తి, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, గ్రంథాలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాయి యాదవ్, ప్రణయ్ శివరాం, తులసి రామ్, మహేందర్, విక్రమ్ స్వామి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు భరోసా చిల్లర పంచాయితీనా ముఖ్యమంత్రి గారు..? సూటిగా ప్రశ్నించిన హరీశ్‌రావు

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ ఎలా ఉందంటే.. పెట్టుబడుల కట్టు కథను నమ్మించేందుకు శత విధాలా ప్రయత్నించి అట్టర్ ఫ్లాప్ అయినట్లు ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మీ ప్రెస్ రిలీజులు, మీ మీడియా కవరేజులు, మీ ఈనో స్టోరీలు ఎవరూ నమ్మడం లేదని చివరకు ప్రెస్‌మీట్ పెట్టావు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఎప్పుడో అయిపోయిన దావోస్‌కు ఇప్పుడు ఎందుకు ఈ దావతు. దావోస్‌లో జరిగే ఎంవోయూలు అన్నీ కూడా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ మాత్రమే, ఎవరైనా ఓపెన్ టెండర్‌లో రావాల్సిందే.. అని ఆర్థిక మంత్రి భట్టి గారు అంటే, మీరేమో లక్షా 82 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చినట్లు గప్పాలు చెబుతున్నారు. భట్టి గారు చెప్పింది నిజమా? మీ మాటలు నిజమా? రేవంత్ రెడ్డి గారూ.. అని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. పొంతన లేకుండా మీరు చెప్పిన కంపెనీలు, పెట్టుబడుల లెక్కలు యావత్ తెలంగాణ ప్రజానీకం గమనించింది. అంతా డొల్ల ప్రచారం అని తేలిపోయింది. రైతు భరోసా కోసం గంపెడు ఆశతో, కొండంత ఆందోళనతో ఎదురుచూస్తున్న రైతుల ఆరాటాన్ని చిల్లర పంచాయితీ అంటవా? ఇంతక ముందు రైతు బంధును బిచ్చం అన్నవు,

## హైడ్రా అంటే నమ్మకం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్' ను ప్రజలు విశ్వసించారు. ఎందుకో తెలియదు కానీ.. దానికి ఫిర్యాదు చేస్తే తమ సమస్యకు వెంటనే పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. అందుకే హైడ్రా అధికారులు నిర్వహించే ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ప్రతి సోమవారం ప్రజల నుంచి వినతులను స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించిన తర్వాత హైదరాబాద్ పరిధిలో ఉన్న అనేక ఆక్రమణల గురించి సమస్యలు ఎక్కువగా హైడ్రా అధికారులకు అందుతున్నాయి. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా ప్రజావాణి నిర్వహిస్తుండటంతో ప్రజలు కూడా వారిని నమ్మి అక్కడకు వచ్చి వినతులను సమర్పిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ నగర పరిధిలో అనేక ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. పోలీసులకు, రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించకున్నా లాభంలేదు. వ్యక్తిగతంగా తమ భూములను ఆక్రమించారని కొందరు, నాలాలను, చెరువులను ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారని ఇలా అనేక రకాలుగా అక్రమాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఈ సమయంలో హైడ్రా రావడం, అది వేగంగా వెళ్లి బుల్ డోజర్ తో కూల్చివేతలను ప్రారంభిచండంతో ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడింది. మిగిలిన శాఖల అధికారులు చుట్టూ తిరిగే కంటే హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆక్రమణలను తొలగిస్తారన్న నమ్మకం ఏర్పడింది.